
# మహబూబ్‌నగర్ వార్త



నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల / నారాయణపేట


## ఎరువుల కొనుగోలుకు ఆధార్‌కార్డు తప్పనిసరి..

**నారాయణపేటజిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష**

**నారాయణపేట ప్రతినిధి,ఆగస్టు 04 ప్రభాతవార్త :** ఎరువులు కొనుగోలు చేసేందుకు రైతులు తప్పనిసరిగా ఆధార్ కార్డులు తీసుకురావాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అన్నారు. శుక్రవారం ఎరువుల దుకాణాలను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. పట్టణంలోని మన గ్రోమోర్ సెంటర్, గణేష్ ట్రేడర్స్ దుకాణాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఐఎఫ్ఎమ్ఎస్ స్టాక్ పొజిషన్‌కు



సంబంధించిన ఫిజికల్ స్టాక్ పొజిషన్‌ను ధృవీకరించారు. ఎలక్ట్రానిక్ పాయింట్ ఆఫ్ సేల్ మిషన్‌లో ద్వారా మాత్రమే విక్రయించాలని డీలర్‌కు సూచించారు. డీలర్‌లు బ్లాక్ మార్కెటింగ్‌ను ఆశ్రయించరాదని హెచ్చరించారు. అలాగే అన్ని ఎరువులను గరిష్ట ధర ప్రకారమే విక్రయించాలని ఆదేశించారు. అవసరాన్ని బట్టి ఎరువులు నిల్వ చేసుకోవాలని సూచించారు. ఎరువులు కొనేందుకు రైతులు తప్పనిసరిగా ఆధార్‌కార్డు వెంట తీసుకురావాలని కలెక్టర్ తెలిపారు. ఎరువులకు సంబంధించిన పూర్తి వివరాలు బోర్డుపై ప్రదర్శించాలని అన్నారు. కార్యక్రమంలో వ్యవసాయాధికారి జాన్ సుధాకర్ తదతరులు పాల్గొన్నారు.

## మద్యం దుకాణాలకు దరఖాస్తుల స్వీకరణ..

**- జిల్లా ఎక్సైజ్ శాఖ అధికారి ప్రభు కుమార్**

**- ఈనెల 21న వనపర్తిలో లాటరీ ద్వారా ఎంపిక**

**వనపర్తి టౌన్,ఆగస్టు4,ప్రభాతవార్త:** 2023-25 సంవత్సరానికి వనపర్తి జిల్లాలోని మద్యం దుకాణాలకు టెండర్ దరఖాస్తుల స్వీకరణ ప్రారంభమైందని , జిల్లాలో మొత్తం 37 ఏ4 షాపులకు 2023-25 సంవత్సరానికి సంబంధించిన లైసెన్స్ కోసం గెజిట్ నోటిఫికేషన్‌ను శుక్రవారం విడుదల చేయడం జరిగిందని జిల్లా ఎక్సైజ్ శాఖ అధికారి ప్రభుకుమార్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో మొత్తం 37 షాపులకు 01.12.2023 నుండి 30.11.2025 సంవత్సరానికి సంబంధించిన లైసెన్స్ కోసం గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేయడం జరిగిందని తెలిపారు. ఆగస్టు 4 నుంచి 18వ తేదీ వరకు ఉదయం 11 నుంచి సాయంత్రం 5 గంటల వరకు పని దినాల రోజుల్లో దరఖాస్తులను స్వీకరించనున్నట్లు తెలిపారు. దరఖాస్తులను వనపర్తి జిల్లా ఐడివోసి లోని మొదటి అంతస్తు రూమ్ నంబర్ 111లో స్వీకరించబడునని, ఆగస్టు 20వ తేదీన దరఖాస్తుల పరిశీలన చేసి 21వ తేదీన సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని గ్రౌండ్ ఫ్లోర్, రూమ్ నంబర్ 3 సమావేశ హాల్‌నందు లక్కీ డిప్ ద్వారా షాపులు కేటాయించడం జరుగుతుందన్నారు. ఒక్కో దుకాణానికి దరఖాస్తు ఫీజు రూ.2 లక్షలు ఉంటుందన్నారు. రూ.2 లక్షల డీడీని డీపీఈవో వనపర్తి పేరు మీద తీయాలన్నారు. ఒక వ్యక్తి ఎన్ని దరఖాస్తులైన ఎన్ని షాపులైనా తీసుకునే అవకాశం ఉంటుందన్నారు. జిల్లాలో 37 మద్యం దుకాణాలకు ప్రభుత్వం నూతన మద్యం పాలసీలో భాగంగా దుకాణాల కేటాయింపుపై రిజర్వేషన్లను అమలు చేయడం జరుగుతుందన్నారు.

## న్యాయం గెలిచింది..

**- డీసీసీ అధ్యక్షుడు జి మధుసూదన్‌రెడ్డి**

**- రాహుల్ గాంధీ కేసు విషయంలో సుప్రీం కోర్టు తీర్పుపై పార్టీ శ్రేణుల సంబురాలు**

**మహబూబ్‌నగర్ బ్యూరో, ఆగస్టు 4, ప్రభాతవార్త :** రాహుల్ గాంధీ రెండేండ్ల జైలు శిక్షపై సుప్రీం కోర్టు స్టే విధించడంపై మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని క్లాక్ టవర్ వద్ద కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు జి మధుసూదన్‌రెడ్డి ఆధ్వర్యంలో పటాకులు కాల్చి సంబురాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా జీఎంఆర్ మాట్లాడుతూ మాజీ ఏఐ



సీసీ అధ్యక్షుడు రాహుల్‌గాంధీపై అప్రజాస్వామికంగా రాజ్యాంగ విరుద్ధంగా అనైతికంగా కేసులు పెట్టిన బీజేపీ నాయకులకు ఈ తీర్పు చెంపపెట్టు లాంటిదనిపేర్కొన్నారు. ఈ తీర్పు ఓ చారిత్రక ఘట్టంగా పేర్కొన్నారు. గుజరాత్ ట్రయల్ కోర్టులో పరువు నష్టం కేసు వేసి ఆ కోర్టు జడ్జిని మార్చి రాహుల్ గాంధీకి రెండేండ్ల జైలు శిక్ష వేశారని ఆరోపించారు. ఈ కేసులో సూరత్ ట్రయల్ కోర్టు ఇచ్చిన జడ్జిమెంట్ కాపీ బయటకు రాకముందే లోక్‌సభ నుంచి రాహుల్‌గాంధీపై అనర్హత వేటు వేశారని అన్నారు. ఆదానీని ప్రశ్నించినందుకే మోడీ ప్రభుత్వం కుట్రపూరితంగానే ఎంపీగా ఉన్న రాహుల్‌గాంధీపై అనర్హత వేటు వేయడంతోపాటు అధికారిక నివాసం ఖాళీ చేయించడంతో బీజేపీ తీరుపై మండిపడ్డారు. బీజేపీ ఎన్ని కుట్రలు కుతంత్రాలు చేసినా చివరికి న్యాయమే గెలిచిందన్నారు. కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకుడు చంద్రకుమార్‌గౌడ్, మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు వసంతారాఘవేంద్రరాజు, జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి సిరాజ్‌ఖాద్రీ, టౌన్ కాంగ్రెస్ అధ్యక్షుడు లక్ష్మణ్‌యాదవ్, జిల్లా మాజీ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు అనిత, ఎస్సీ సెల్ అధ్యక్షుడు సాయిబాబ, మైనార్టీ సెల్ చైర్మన్ ఫయాజ్, ఐఎన్‌టీయూసీ జిల్లాధ్యక్షుడు రాములయాదవ్, యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ అధ్యక్షుడు చంద్రశేఖర్, నాయకులు ఆవేజ్, ఫక్రుద్దీన్, , అజ్మత్, నాగరాజు, కిషన్‌నాయక్ పాల్గొన్నారు.

## మద్యం దుకాణాలకు దరఖాస్తులు షురూ..

**- గజిట్ విడుదల వెంటనే షాప్‌నెంబర్1 ఒక దరఖాస్తు**

**- కలెక్టర్ రవినాయక్‌కు సమర్పించిన వెంకటేశ్వర్లు..**

**మహబూబ్‌నగర్ బ్యూరో, ఆగస్టు 4, ప్రభాతవార్త :** మద్యం దుకాణాలకు సమర్పించే దరఖాస్తుల్లో భాగంగా శుక్రవారం ఎక్సైజ్ శాఖ గెజిట్ విడుదల చేసిన వెంటనే మహబూబ్‌నగర్ జిల్లాలోని షాప్‌నెంబర్ వన్ మద్యం దుకాణానికి ఒక దరఖాస్తు వేసినట్లు ఎక్సైజ్ సూపరిం టెండెంట్ ఐదులు తెలిపారు. మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రానికి



చెందిన వైష్ణవి మద్యం దుకాణాదారు వెంకటేశ్వర్లు మహబూబ్‌నగర్‌లోని మద్యం దుకాణం -1కు దరఖాస్తు చేస్తూ తన దరఖాస్తు ఫారాన్ని కలెక్టర్ జి రవినాయక్‌కు సమర్పించారు. కార్యక్రమంలో ఎక్సైజ్ అధికారులు ఉన్నారు.

**తెలంగాణ స్టేట్ కో ఆపరేటివ్ కన్స్యూమర్ ఫెడరేషన్ నూతన కార్యాలయం**

## ప్రారంభోత్సవానికి హాజరైన మంత్రి, ఎమ్మెల్యేలు

**గద్వాల ప్రతినిధి, ఆగస్టు 04 ప్రభాతవార్త :** హైద రాబాద్‌లో తెలంగాణ స్టేట్ కో ఆపరేటివ్ కన్స్యూ మర్ ఫెడరేషన్ నూతన కార్యాలయం ప్రారం భోత్సవానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర మంత్రి శ్రీనివా స్‌గౌడ్, గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర కన్స్యూమర్ ఫెడరేషన్ చైర్మన్ గట్టు తిమ్మప్ప శాలువా కప్పి పుష్పగుచ్ఛం ఇచ్చి ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా ఎమ్మెల్యేలు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



ప్రారంభోత్సవానికి హాజరైన మంత్రి, ఎమ్మెల్యేలు

# హరితహారం లక్ష్యాన్ని సాధించాలి..!

**కస్టం మిల్లింగ్ రైస్ పెంచాలి**

**గ్రామ పంచాయతీ భవనాల వివరాలను స్టేజీవారిగా సమర్పించాలి**

**గొర్రెల పంపిణీ వివరాలు ఆన్‌లైన్‌లో**

**నమోదు చేయాలి:కలెక్టర్ జి. రవినాయక్**

**మహబూబ్‌నగర్ బ్యూరో,ఆగస్టు 04 ప్రభాతవార్త :** తెలంగాణకు హరితహారం కార్యక్రమంలో భాగంగా జిల్లాకు నిర్దేశించిన లక్ష్యాన్ని వచ్చే సోమవారం నాటికి 90 శాతం పూర్తి చేయాలని, ముఖ్యంగా సంపద వనాలపై ఎక్కువగా దృష్టి కేంద్రీకరించాలని జిల్లా కలెక్టర్ జి. రవినాయక్ ఆదేశించారు. ఇందుకుగాను స్థానిక సంస్థల ఇంఛార్జి అదనపు కలెక్టర్, డిఆర్‌డిఓ, ఇరిగేషన్ అధికారులు ఈ అంశంపై ఎక్కువగా దృష్టి కేంద్రీకరించాలని అన్నారు. శుక్రవారం ఆయన వివిధ అంశాలపై జిల్లా అధికారులతో విడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. తెలంగాణకు హరితహారం కింద 40 లక్షల మొక్కలకు గాను ఇప్పటివరకు 35 లక్షలు పూర్తి చేసినట్లు స్థానిక సంస్థల అదనపు ఇంఛార్జి కలెక్టర్, డిఆర్‌డిఓ యాదయ్య జిల్లా కలెక్టర్‌కు వివరించారు. సంపద వనాలతో పాటు, హరితహారం కింద 90శాతం లక్ష్యాలను సోమవారం నాటికి పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. గృహలక్ష్మి పథకం కింద లబ్దిదారులకు ఇచ్చేందుకు ముందుగానే ఖాళీగా



మాట్లాడుతున్న కలెక్టర్ జి. రవినాయక్

ఉన్న ప్రభుత్వ స్థలాలను గుర్తించాలని అన్నారు. దళితబంధు కార్యక్రమం కింద లబ్దిదారుల వివరాలను సేకరించి సిద్ధంగా ఉంచుకోవాలని అన్నారు. గొర్రెల పంపిణీ పథకం కింద పంపిణీ చేసిన గొర్రెల వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని అన్నారు. జిల్లాలో కస్టం మిల్లింగ్ రైస్ తక్కువగా ఉన్నందున ఈ అంశంపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని, అన్ని రైస్ మిల్లులు సీఎంఆర్ ఇచ్చే విధంగా చర్యలు చేపట్టాలని రెవెన్యూ అదనపు కలెక్టర్ మోహన్‌రావును ఆదేశించారు. ఎరువులు, విత్తనాలపై వ్యవసాయ అధికారులు దృష్టి కేంద్రీకరించాల్సిందిగా జిల్లా వ్యవసాయ శాఖ అధికారిని ఆదేశించారు. గ్రామ పంచాయతీ భవనాల నిర్మాణంలో భాగంగా వివిధ స్థాయిలలో ఉన్న గ్రామ పంచాయతీ భవనాల వివరాలు స్టేజీ వారిగా సమర్పించాలని కోరారు. వైకుంఠధామాలకు విద్యుత్ కనెక్షన్లు, తాగునీటి సౌకర్యం కల్పనలో భాగంగా పనులు త్వరగా పూర్తి చేసేందుకు రెండు మండలాను ఒక ఏజెన్సీకి అప్పగించాల్సిందిగా కలెక్టర్ సూచించారు. 59 జిఓ కింద మూడు రోజుల్లో వెరిఫికేషన్ పూర్తి చేయాలని ఆదేశించారు. హరితహారంతో పాటు, వర్షాలు వచ్చి తగ్గినందున గ్రామాల్లో పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాల్సిందిగా జిల్లా పంచాయతీ అధికారిని ఆదేశించారు. ఇరిగేషన్ అధికారులు సంపద వనాలతో పాటు, బండ్, కెనాల్స్‌పై మొక్కలు నాటడంపై దృష్టి సారించాల్సిందిగా జిల్లా కలెక్టర్ ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు. రెవెన్యూ అదనపు కలెక్టర్ ఎస్. మోహన్‌రావు, స్థానిక సంస్థల ఇంఛార్జి అదనపు కలెక్టర్, డిఆర్‌డిఓ యాదయ్య, సంబంధిత శాఖల అధికారులు వారి శాఖకలు సంబంధించి పనుల పురోగతిపై జిల్లా కలెక్టర్‌కు వివరించారు.

**ఎన్నికల ఓటర్ జాబితా, పోలింగ్ స్టేషన్ల మార్పు చేర్పులపై**

# అభ్యంతరాలు ఉంటే ప్రతిపాదనలు సమర్పించాలి

**- నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్**

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, ఆగస్టు 04 ప్రభాతవార్త:** నాగర్‌కర్నూల్ జిల్లా ఎన్నికల ఓటరు జాబితా, పోలింగ్ స్టేషన్ల మార్పు చేర్పులపై అభ్యంతరాలు ఉంటే ప్రతిపాదనలు సమర్పించాలని జిల్లా కలెక్టర్ పి. ఉదయ్‌కుమార్ పొలిటికల్ పార్టీ ప్రతినిధులను కోరారు. శుక్రవారం ఉదయం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం కాన్ఫరెన్స్ హాల్‌లో జిల్లా కలెక్టర్ అదనపు కలెక్టర్ రెవెన్యూ కె.సీతారామారావుతో కలిసి పొలిటికల్ పార్టీ ప్రతినిధులతో 2వ స్పెషల్ సమ్మరీ రివిజన్‌పై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వివరిస్తూ ఎన్నికలు సమీపంలో ఉన్నందున ఇదే చివరి సమ్మరి రివిజన్ ఉంటుందని,అక్టోబర్ 01వ తేదీ నాటికి 18 సంవత్సరాల వయస్సు పూర్తి అగుచున్న యువత ఇప్పుడే ఓటరు జాబితాలో పేరు నమోదుకు ధరఖాస్తు చేసుకోవాలన్నారు. అక్టోబర్ 1 నాటికి 18 సంవత్సరాల వయస్సు పూర్తి అయిన ప్రతి యువత ఓటర్ జాబితాలో పేరు నమోదు చేసుకునే విధంగా చూడాలని పార్టీ ప్రతినిధులకు సూచించారు. అదే విధంగా డబుల్ ఓటర్లు ఉన్నట్లు లేదా మృతి చెందిన వారి పేర్లను తొలగించాల్సి ఉందని గమనిస్తే ఫారం 7ద్వారా ధరఖాస్తులు బి.ఎల్.ఓలకు ఇవ్వాలన్నారు. ఆగస్టు 21 ముసాయిదా ఓటరు జాబితా ప్రచురించడం జరుగుతుందని, ముసాయిదా జాబితాను పరిశీలించి అందులో ఏమైనా అభ్యంతరాలు ఉంటే వాటిని సెప్టెంబర్ 19వ తేదీ లోగా తీసుకోవడం జరుగుతుందన్నారు. వచ్చిన అభ్యంతరాలను సెప్టెంబర్ 28లోగా పరిష్కరించి అక్టోబర్ 1న ఎన్నికల కమిషన్ ఆమోదం కొరకు పంపించి అక్టోబర్ 4వ తేదీన తుది ఓటర్ జాబితా విడుదల చేయడం జరుగుతుందన్నారు. నాగర్‌కర్నూల్ జిల్లాలోని నాగర్‌కర్నూల్ నియోజకవర్గం-81లో 259 పోలింగ్, అచ్చంపేట-82లో 265 పోలింగ్ కేంద్రాలు, కొల్లాపూర్-85లో 268 పోలింగ్ కేంద్రాలు ఉన్నట్లు తెలిపారు. కొల్లాపూర్‌లో కొత్తగా మరో పోలింగ్ స్టేషన్‌కు ప్రతిపాదనలు వచ్చాయని, ఇంకా ఏమైనా మార్పు చేర్పులు లేదా కొత్త పోలింగ్ కేంద్రాల ఏర్పాటు అవసరమని భావిస్తే నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి ఏర్పాటు చేసే సమావేశంలో ప్రతిపాదనలు పెట్టాలని సూచించారు. ఒక్కో పోలింగ్ కేంద్రంలో గరిష్టంగా 1300 ఓటర్లు కలిగి ఉంటారని, గత 6 నెలల నుంచి కొత్త ఓటర్లు ఎక్కడైన పెరిగినట్లు గుర్తిస్తే ప్రతిపాదనలు పెట్టాలన్నారు. తప్పులు లేని ఓటర్ జాబితా రూపొందించేందుకు పొలిటికల్ పార్టీలు తమ పోలింగ్ బూత్ ఏజెంట్‌లను నియమించి వారి పేర్లు ఇవ్వాలన్నారు. సమావేశంలో ఆర్డీఓ నాగర్‌కర్నూల్ కే.వెంకట్‌రెడ్డి, అచ్చంపేట ఆర్డీఓ గోపిరాం, కొల్లాపూర్ ఆర్డీఓ నాగయ్య, పొలిటికల్ పార్టీ ప్రతినిధులు ఎం.శివశంకర్, మొహమ్మద్ హుస్సేన్, లక్ష్మయ్య, బాలకృష్ణ, కళ్యాణ్, రవి, వెంకటయ్య, చందు తదితరులు ఉన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్

# మద్యం దుకాణాలకు ధరఖాస్తుల స్వీకరణ..!

**- జిల్లా ఎక్సైజ్ శాఖ అధికారి షేక్ ఫయాజుద్దిన్**

**- జిల్లా వ్యాప్తంగా 67 షాపులకు నోటిఫికేషన్ విడుదల**

**- ఈ నెల 21న నాగర్‌కర్నూల్‌లో లాటరీ ద్వారా ఎంపిక**

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి,ఆగస్టు04 ప్రభాతవార్త:** నాగర్‌కర్నూల్ జిల్లాలోని మద్యం దుకాణాలకు ధరఖాస్తుల స్వీకరణ ప్రారంభమైందని, జిల్లాలో మొత్తం 67 షాపులకు 2023-25 సంవత్సరానికి సంబంధించిన లైసెన్స్ కోసం గెజిట్ నోటిఫికేషన్‌ను శుక్రవారం విడుదల చేశారు. మద్యం దుకాణాలకు ధరఖాస్తులు చేసుకోవాలని జిల్లా ఎక్సైజ్ శాఖ అధికారి షేక్ ఫయాజుద్దిన్ తెలిపారు. జిల్లాలో మొత్తం 67 షాపులకు 01-12-2023 నుంచి 30-11-2025 వరకు సంబంధించి లైసెన్స్ కోసం గెజిట్ నోటిఫికేషన్‌ను విడుదల చేశారు. నేటి నుంచి ఈ నెల 18 తేదీ వరకు ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఆయా పనిదినాల్లో రోజుల్లో ధరఖాస్తులను స్వీకరించనున్నారు. చివరి తేదీ 18న సాయంత్రం 6 గంటల వరకు ధరఖాస్తులను స్వీకరించబడునని ఆయన తెలిపారు. నాగర్‌కర్నూల్ జిల్లా సమీకృత కార్యాలయ సముదాయంలోని మొదటి అంతస్తులో గల జిల్లా మద్యం నిషేధం మరియు ఎక్సైజ్ కార్యాలయం రూమ్ నెంబరు ఎఫ్ 16 మరియు ఎఫ్ 17 మద్యం దుకాణాల ధరఖాస్తులను అందజేయాలని సూచించారు. ఈ నెల 20న ధరఖాస్తులను పరిశీలించి 21న సమీకృత జిల్లా కార్యాలయ సముదాయ కలెక్టరేట్ ప్రజావాణి హాల్‌లో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన లాటరీ ద్వారా ఎంపిక చేయనున్నట్లు ఆయన తెలిపారు. ఒక్కో దుకాణానికి ధరఖాస్తు ఫీజు రూ.2లక్షలు ఉంటుందన్నారు. ఒక వ్యక్తి ఎన్ని ధరఖాస్తులైన,ఎన్ని షాపులైన తీసుకునే అవకాశం ఉంటుందన్నారు. జిల్లాలో 67 మద్యం దుకాణాలకు ప్రభుత్వం నూతన మద్యం పాలసీలో భాగంగా దుకాణాల కేటాయింపుపై రిజర్వేషన్లు అమలు చేయడం జరుగుతుందన్నారు. ఎస్టీలకు 4, ఎస్సీలకు 9, గౌడ కులస్తులకు 9 దుకాణాలను రిజర్వేషన్ కల్పించడం జరిగిందని, మిగతా 45 షాపులకు ఎవరైన ధరఖాస్తు చేసుకోవచ్చునన్నారు. ధరఖాస్తు దారులు రూ.2 లక్షల డీడీని డీఈపీఓ నాగర్‌కర్నూల్ పేరు మీద తీయాలన్నారు. ఈ నెల 21న ఉదయం 11 గంటలకు కలెక్టర్ ఆధ్వర్యంలో మద్యం దుకాణాల కేటాయింపుపై డ్రా ఉంటుందన్నారు. శుక్రవారం షాపు నెం.38పై ఒక ధరఖాస్తును స్వీకరించడం జరిగిందని జిల్లా ఎక్సైజ్ శాఖ అధికారి ఫయాజుద్దిన్ తెలిపారు.



38 షాపు ధరఖాస్తును స్వీకరిస్తున్న జిల్లా ఎక్సైజ్ శాఖ అధికారి ఫయాజుద్దిన్

## దేవరకద్రకు 100 పడకల ఆసుపత్రి మంజూరు..!

**- రూ.35 కోట్లు మంజూరు**

**- జీఓ విడుదల చేసిన మంత్రి హరీష్‌రావు**

**- ఫలించిన ఎమ్మెల్యే ఆల కృషి**



మంత్రి హరీష్‌రావుకు పుష్పగుచ్ఛాన్ని అందజేస్తున్న ఎమ్మెల్యే ఆల

**దేవరకద్ర,ఆగస్టు 04 ప్రభాతవార్త:** దేవరకద్ర నియోజకవర్గ కేంద్రానికి శుక్రవారం ప్రభుత్వం 100 పడకల ఆసుపత్రిని మంజూరు చేసి ంది.దీనికి గాను రూ.35 కోట్లు మంజూరు చేస్తూ అట్టి జీఓను రాష్ట్ర వైద్యఆరోగ్యశాఖ మంత్రి హరీష్‌రావు విడుదల చేశారు.దీంతో ఈ విషయంలో ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి కృషి ఫలించినట్లైంది.గత కొన్నేళ్లుగా దేవరకద్రలో 100 పడకల ఆసుపత్రిని ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే ఆల ప్రయత్నం చేస్తున్నారు.ఆ రోజు రానే వచ్చింది.దీంతో దేవరకద్ర మండల ప్రజలతో పాటు పరిసర మండలాలకు చెందిన ప్రజలు ఆనందం వ్యక్త పరుస్తున్నారు.ఎమ్మెల్యే ఆలకు కృతజ్ఞతలు తెలుపుతున్నారు.దీంతో దేవరకద్ర నియోజకవర్గ ప్రజల చిరకాల కోరిక నెరవేరినట్లైంది.

**హరీష్‌రావుకు కృతజ్ఞతలు తెలిపిన ఎమ్మెల్యే ఆల..**

దేవరకద్రకు ఆసుపత్రిని మంజూరు చేయడంతో శుక్రవారం రాష్ట్ర వైద్యఆరోగ్యశాఖ మంత్రి హరీష్‌రావుకు ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.హైద్రాబాద్‌లో ఆయనకు కలసి పుష్పగుచ్ఛాన్ని అందజేసి ధన్యవాదాలు తెలిపారు.

**ఎమ్మెల్యే ఆలకు కృతజ్ఞతలు....ప్రజాప్రతినిధులు**

దేవరకద్రకు 100 పడకల ఆసుపత్రిని మంజూరు చేయడంతో మండల ప్రజాప్రతినిధులు ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.దేవరకద్రలో శుక్రవారం యంపీపీ రమాశ్రీకాంత్‌యాదవ్,బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు జెట్టి నరసింహ్మారెడ్డి,మాజీ అధ్యక్షుడు కుర్వ శ్రీకాంత్ యాదవ్ మాట్లాడారు.గతంలో ఏ ప్రభుత్వం చేయని పనులను బీఆర్ఎస్ ప్రభుత్వం చేసి చూపిస్తుందన్నారు.ప్రజా సంక్షేమం విషయంలో ఎమ్మెల్యే ఆల చేస్తున్న కృషి అభినందనీయమన్నారు.ఈ సందర్భంగా ముఖ్యమం త్రి కేసీఆర్,వైద్యఆరోగ్యశాఖ మంత్రి హరీష్‌రావులకు వారు కృతజ్ఞతలు తెలిపారు.



మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల

## తమపట్ల ఇంత వివక్ష ఎందుకు..!

**నిధులు మంజూరైన మమకారం లేదు**

**ప్రజాప్రతినిధులు చొరవ తీసుకుని ఆదుకోండి**

**ఉప్పునుంతల,ఆగస్టు 04 ప్రభాతవార్త :** తమపట్ల ఎందుకు ఇంత వివక్షత చూపిస్తున్నారు. నన్ను ఆదుకోవాలని ఎన్నిసార్లు వేడుకున్న మమకారం లేదు. నన్ను నమ్ముకుని ఆశ్రయం తీసుకుంటున్న వారికి వెలుగునివ్వకపోవడంతో వారు వారి కుటుంబ సభ్యులు నిత్యం శాపనార్థాలు పెడుతున్నారు. ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షాలకు తుంపర వర్షం కురుస్తుంటే నాపై వేలెత్తి చూపుతున్నారు. తనకు తోడు,నీడ అందించే దేవుడు వస్తాడా లేదా అని నేను నిత్యం ఎదురుచూడాల్సివస్తుంది. నా దగ్గర పుష్కలంగా డబ్బు ఉన్న నన్ను నాగోడు పట్టించుకోకపోవడంతో భవిష్యత్‌లో నా పాపం తగలకపోతదా నన్ను నమ్ముకుని నిత్యం నాకు తోడుగా నిలుస్తున్న వారి పట్ల కురుణించి ఆదుకోవాలని ఓ పాఠశాల దీనగాథ. వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలోని లక్ష్మాపూర్ గ్రామంలో ప్రాథమికోన్నత పాఠశాలకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, తెలంగాణ రాష్ట్ర విద్యాశాఖ వారు సంయుక్తంగా మన ఊరు మనబడి పథకం కింద దాదాపు 8 లక్షల వరకు సంవత్సరంన్నర కాలం క్రితం నిధులు మంజూరు చేశారు. ఈ పాఠశాలలో మరమ్మతు పనులు చేపట్టడానికి ఎవరు ముందుకు రావడం లేదని స్థానిక విద్యాశాఖ అధికారులు చెప్పుకొస్తున్న అక్కడి గ్రామస్తులను, ప్రజా ప్రతినిధులను సమన్వయం చేయడంలో విద్యాశాఖ, ఉపాధ్యాయులు విఫలమయ్యారని చెప్పవచ్చు. మండలంలో మనఊరు మనబడి కింద ఎంపికైన గ్రామాల్లో పనులు పూర్తయినప్పటికి ఈ పాఠశాలకు మోక్షం రాకపోవడంతో ప్రజాప్రతినిధుల పట్ల అధికారులు, ఉపాధ్యాయుల పట్ల విద్యార్థుల తల్లిదండ్రులు సుముఖత చూపడం లేదని చెప్పవచ్చు.మండల స్థాయి విద్యాశాఖ అధికారులు,స్థానిక ఉపాధ్యాయులు అచ్చంపేట ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ గువ్వల బాలరాజు, స్థానిక సర్పంచ్ దృష్టికి తీసుకెళ్లి విషయం వివరించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. కానీ నిధులు మంజూరు అయ్యాయి. ఎవరు పనులు చేయడానికి ముందుకు రావడం లేదని కుంటి సాకులు చెప్పేదానికన్నా ఎలా చేసి ముందుకెళ్లాలని ఆలోచనలు చేసే ప్రయత్నం చేయకపోతే ఎలా అని గ్రామస్తులు, విద్యార్థుల తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా అందరిని సమన్వయం చేసి మన ఊరు మనబడి పథకం కింద పాఠశాల మరమ్మతు పనులు చేపడతారని గ్రామస్తులు, విద్యార్థుల తల్లిదండ్రులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.




## రోడ్డు ప్రమాద యువకుడిని పరామర్శించి ఎల్‌ఓసీ అందించిన ఎమ్మెల్సీ



**కల్వకుర్తి,ఆగస్టు 04 ప్రభాతవార్త:** కల్వకుర్తి పట్టణానికి చెందిన అశోక్ అనే యువకుడు హైదరాబాద్‌లో గత వారం రోజుల క్రితం రోడ్డు ప్రమాదానికి గురయ్యాడు. కల్వకుర్తి పట్టణ యువకులు బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు బృంగి ఆనంద్‌కుమార్ దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డికి విషయాన్ని వివరించడంతో స్పందించిన ఆయన సీఎం సహాయ నిధి నుంచి రూ.2,50లక్షల ఎల్‌ఓసీ చెక్కును ప్రభుత్వం నుంచి మంజూరు చేయించారు. శుక్రవారం బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు బృంగి ఆనంద్‌కుమార్, మాజీ సర్పంచ్ సుదర్శన్‌రెడ్డి, మాజీ డైరెక్టర్ షాన్‌వాజ్‌ఖాన్‌లతో కలిసి ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి పరామర్శించి అశోక్ తల్లికి ఎల్‌ఓసీ చెక్కును అందించారు. మెరుగైన వైద్య సేవలు అందించాలని ఆసుపత్రి వైద్యులకు సూచించారు. కార్యక్రమంలో సురేందర్‌రెడ్డి, శశికుమార్‌గౌడ్ తదితరులు ఉన్నారు.

## దివ్యాంగులకు ఐదుశాతం రిజర్వేషన్ కల్పించాలి..

**వికలాంగుల జాయింట్ యాక్షన్ కమిటి జిల్లా కన్వీనర్**



**నారాయణపేట ప్రతినిధి,ఆగస్టు 04 ప్రభాతవార్త :** నేటినుంచి ప్రారంభం కానున్న ఎక్సైజ్ లిక్కర్ షాప్ టెండర్లలో దివ్యాంగులకు ఐదు శాతం రిజర్వేషన్ కల్పించాలని వికలాంగుల జాయింట్ యాక్షన్ కమిటి జిల్లా కన్వీనర్ బిజ్వార్ నగేష్‌గౌడ్ అన్నారు. ఉట్కూర్ మండలంలోని బిజ్వార్ గ్రామంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ఎక్సైజ్ నోటిఫికేషన్ వెంటనే రద్దు చేసి జిఓ 98ను సవరిస్తూ వాటిలో దివ్యాంగులకు ఐదుశాతం రిజర్వేషన్ కల్పిస్తూ నూతన నోటిఫికేషన్ విడుదల చే యాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈరోజు రాష్ట్రంలో దాదాపు 20 లక్షల దివ్యాంగులు ఉన్నారు. మమ్మల్ని ఎవరు గుర్తించడం లేదు. లిక్కర్ షాపుల్లో రిజర్వేషన్ కల్పించినట్లయితే కొంతమందికి ఉపాధి కల్పించినట్లవుతుందని అన్నారు.

## కాంగ్రెస్ పార్టీలోకి భారీగా చేరికలు..

**పార్టీ కండువా కప్పి ఆహ్వానించిన జడ్పీ ఛైర్‌పర్సన్**



**గద్వాల ప్రతినిధి,ఆగస్టు 04 ప్రభాతవార్త :** మండల పరిధిలోని పూడూర్, ఎర్రవల్లి గ్రామానికి చెందిన పసుపుల క్రిష్ణ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు, వార్డు మెంబర్ కోదండరాముడు, రాముడు, కె. శ్రీనివాసులు, మల్దకల్ గ్రామ బిఆర్ఎస్, బిజెపి కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి జడ్పీ చైర్‌పర్సన్ సరిత పార్టీ కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. మండల కేంద్రానికి చెందిన మధు ఆధ్వర్యంలో 50 మంది బిఆర్ఎస్, బిజెపి పార్టీ నాయకులు జడ్పీ ఛైర్‌పర్సన్ సరిత తిరుపతయ్య సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బండ్ల చంద్రశేఖర్‌రెడ్డి, శెట్టి ఆత్మూర్ లక్ష్మణ్, పాతపాలెం శ్రీనివాస్‌గౌడ్, పూడూరు ఈశ్వర్,కిట్టు, మల్లెందొడ్డి మద్దిలేటి, ఇమ్మానుయేల్, ధరూర్ రవి, నరసింహులు ఉన్నారు.

## అయ్యప్ప భక్తులకు అన్ని విధాల చేయూతనందిస్తా



**నారాయణపేట ప్రతినిధి,ఆగస్టు 04 ప్రభాతవార్త :** అయ్యప్ప భక్తులకు అన్ని విధాలా తనవంతుగా చేయూతనందిస్తానని భక్తికి నిదర్శనం అయ్యప్ప దీక్ష అని వారికి వెన్నంటి ఉంటానని లయన్స్ క్లబ్ డిస్ట్రిక్ గవర్నర్ హరి నారాయణ్ భట్టడ్ అన్నారు. శబరి పీఠం సన్నిధానం గౌరవ అధ్యక్షులు హరినారాయణ్ భట్టడ్ లయన్స్ క్లబ్ గవర్నర్‌గా పదవి బాధ్యతలు పొందినందున శుక్రవారం ఆయన స్వగృహంలో శబరి పీఠం సన్నిధానం భక్తులు అయ్యప్ప పూలమాలు, శాలువాతో ఘనంగా సత్కరించి మిఠాయిలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో అచల భారత అయ్యప్పదీక్ష ప్రచార సమితి జిల్లా అధ్యక్షులు కాకర్ల భీమయ్య, అప్పి జంగిటి వెంకటేష్, బాలాఈ, బట్టి తిప్పన్న, మల్లేష్, కడెంపల్లి రఘు, సోషల్ నర్సింహ పాల్గొన్నారు.

## జిల్లా అధికారిని సన్మానించిన ఉపాధ్యాయులు



**మూసాపేట,ఆగస్టు 04 ప్రభాతవార్త :** మూసాపేట మండల కేంద్రంలోని ఎమ్మార్సీ భవనంలో జిల్లాలో ఏఎంఓ అధికారిని శుక్రవారం ఉపాధ్యాయులు సన్మానించారు. ఎఫ్ఎల్ఎన్ తొటిమెట్టు ట్రైనింగ్‌లో భాగంగా ప్రాథమిక పాఠశాలలో గణితంపై ట్రైనింగ్ జరుగుతుండగా ట్రైనింగ్‌కు జిల్లా ఏఎంఓ అధికారి దుంకుడు శ్రీనివాస్ ట్రైనింగ్ పర్యవేక్షించారు. అనంతరం జిల్లా ఏఎంఓ అధికారి దుంకుడు శ్రీనివాసులును మండల ఎమ్మార్సీ తరపున ఉపాధ్యాయులు ఘనంగా శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో నోడల్ అధికారి గోపాల్‌రాజు, తపస్ ఉపాధ్యాయుల సంఘం మండల అధ్యక్షుడు రవినాయక్, పిఆర్‌టియు అధ్యక్షుడు భాస్కర్, ఆర్పీలు రాఘవేందర్, సురేష్, వెంకటేష్,లక్ష్మణ్‌గౌడ్ పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారం పీఆర్‌టీయూ టీఎస్‌తోనే సాధ్యం...



**వెల్దండ, ఆగస్టు 04 ప్రభాతవార్త:** ఉపాధ్యాయ సంఘం వారోత్సవాల్లో భాగంగా జెడ్పీహెచ్ఎస్ వెల్దండ, రాచూర్, కొత్త పెద్దాపూర్ గ్రామాల్లో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని పీఆర్‌టీయూ టీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి తుమ్మల సురేందర్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయుల సంబంధిత పెండింగ్ బిల్లుల సమస్యలను పరిష్కరిస్తామని, కోర్టు జడ్జిమెంట్ వచ్చిన వెంటనే బదిలీలతో కూడిన పదోన్నతులు కల్పిస్తామన్నారు. పండితుల సమస్యలను కూడా పరిష్కరించే విధంగా కృషి చేస్తామన్నారు. 2003 డీఎస్సీ అభ్యర్థులకు ఈ నెల 31 లోపు పాత పెన్షన్ విధానం అమలయ్యే విధంగా చర్యలు చేపడుతామని, అన్ని ఆసుపత్రుల్లో హెల్త్ కార్డులు పనిచేసే విధంగా కృషి చేస్తామన్నారు. త్వరలో పీఆర్సీ కమిషన్ వేయించి ఐఆర్ ఇప్పించే విధంగా సీఎం కేసీఆర్ దృష్టికి తీసుకెళ్లి ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరిస్తామన్నారు. కార్యక్రమంలో పీఆర్‌టీయూ టీఎస్ రాష్ట్ర శాఖ అసోసియేట్ అధ్యక్షులు జైపాల్‌రెడ్డి, రాష్ట్ర నాయకులు వెంకట్‌రెడ్డి, నరేందర్‌రెడ్డి, కృష్ణారెడ్డి, ప్రధానోపాధ్యాయులు వరలక్ష్మి, శ్రీనివాసులు, రాజేందర్‌రెడ్డి, జగన్, రాష్ట్ర బాధ్యులు జైపాల్‌రెడ్డితో పాటు తదితరులు ఉన్నారు.

## యాదగిరిగుట్టలో కౌకుంట్ల భజనమండలి సభ్యుల భజనలు




**దేవరకద్ర,ఆగస్టు 04 ప్రభాతవార్త:** కౌకుంట్ల మండల కేంద్రానికి చెందిన శ్రీ చెన్నకేశవస్వామి భజన మండలి సభ్యులు శుక్రవారం యాదగిరి గుట్టలో భజనలు చేశారు. ఈ సందర్భంగా స్వామివారి సన్నిధిలో అఖండహరినామ సంకీర్తన భజనలు చేశారు. అలాగే స్వామివారి జ్యోతి ముందు ప్రత్యేకంగా పారాయణాన్ని అలపించారు. స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా యాదగిరిగుట్ట దేవస్థానం అర్చకులు శ్రీ చెన్నకేశవస్వామి భజన మండలి సభ్యుల పై అక్షింతలు చల్లి ఆశీర్వచనం పలికారు. ఈ కార్యక్రమంలో శ్రీ చెన్నకేశవస్వామి భజనమండలి సభ్యులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

# మారుమూల ప్రాంతంగా బిసి కాలనీ..!!

**నిర్మాణాలకు నోచని రోడ్లు, డ్రైనేజీలు**
**అరకొర వీధిలైట్లతో అవస్థలు**
**రాత్రివేళల్లో బిసి కాలనీలో నడవాలంటేనే**
**జంకుతున్న కాలనీ వాసులు**
**బెస్ట్ అవార్డు పొందిన భూత్పూర్ మున్సిపాలిటీకి**
**మాయని మచ్చలా బిసి కాలనీ**



డ్రైనేజీ నిర్మాణాలు లేక రోడ్లపై పారుతున్న మురుగునీరు



అధ్వానంగా బిసి కాలనీ రోడ్డు



వీధిలైట్లు లేక కారు చీకటిలో బిసి కాలనీ

**భూత్పూర్,ఆగస్టు 04 ప్రభాతవార్త :** నూతన మున్సిపాలిటీగా ఏర్పడిన భూత్పూర్ అనతికాలంలోనే కేంద్ర, రాష్ట్రాల చేత బెస్ట్ (ఉత్తమ)మున్సిపాలిటీగా అవార్డు దక్కించుకుంది. ఎటు చూసిన విశాల సిసి రోడ్లు, పచ్చనిచెట్లు, ఉద్యానవన పూల మొక్కలు ఇవ్వన్ని నాణేనికి ఒకవైపు మాత్రమే. మున్సిపాలిటీలోని పది వార్డులు, తండాలు చక్కని రోడ్లు, డ్రైనేజీలతో నూతన నగరాలుగా దర్శనమిస్తున్నాయి. అదేమీ చిత్రమో మున్సిపాలిటీలోని 9వ వార్డు బిసి కాలనీ మాత్రం అభివృద్ధికి ఆమడ దూరంలో ఉంది. బిసి కాలనీలో నూతన మస్జీద్ వరకు సిసి రోడ్డు వేసి బాలికల ప్రాథమిక పాఠశాల, పంచవటి ఆసుపత్రి రోడ్, చర్చి రోడ్, మస్జీద్ నుంచి మామిడితోట వరకూ రోడ్డులేక, డ్రైనేజీలు నిర్మించక మున్సిపాలిటీ పాలకులు, పాలకవర్గం తమను అవస్థల పాల్జేస్తున్నారని పలువురు బిసి కాలనీ వాసులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. చీకటైతే చాలు పాములు, వీధి కుక్కల బెడద కాలనీలో తీవ్రంగా ఉంది. తాము అసలు మున్సిపాలిటీలో ఉన్నామా లేక మారుమూల శివారు ప్రాంతంలో ఉన్నామా అని కాలనీ వాసులు పెదవి విరుస్తున్నారు. వార్డు ఆఫీసర్, వార్డు కౌన్సిలర్‌లు బిసి కాలనీ సమస్యలు పరిష్కరించడంలో అలసత్వం వహిస్తున్నారన్న విమర్శలు కాలనీ వాసుల నుంచి బాహాటంగా వ్యక్తమవుతున్నాయి. వార్డు కౌన్సిలర్ ప్రతిపక్ష పార్టీ కాంగ్రెస్‌కు చెందినవారు కాబట్టి నిధుల మంజూరు, అభివృద్ధి పనులు జరగడం లేవనే ఆరోపణలూ లేకపోలేవు. వార్డు కౌన్సిలర్ వార్డు అభివృద్ధికి సహకరించడం లేదనే వాదన మున్సిపల్ కౌన్సిల్ నుంచి బాహాటంగా వినవస్తోంది. ఏదేమైనా పార్టీలు వేరైనా అభివృద్ధికి పార్టీలకతీతంగా అభివృద్ధి పనులు చేపడుతూ బిసి కాలనీ సమస్యలు సత్వరం పరిష్కరించాలని బిసి కాలనీ వాసులు కోరుతున్నారు.

# దేవరకద్రలో ఘనంగా వాసవిమాత పల్లకిసేవ..!

**- అలంకరణలో దర్శనమిచ్చిన అమ్మవారు**



దేవరకద్రలో వాసవిమాతకు పూజలు చేస్తున్న భక్తులు

**దేవరకద్ర,ఆగస్టు 04 ప్రభాతవార్త:** దేవరకద్రలోని శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవారి దేవస్థానంలో శుక్రవారం అమ్మవారి పల్లకిసేవ కార్యక్రమాన్ని అత్యంత ఘనంగా నిర్వహించారు. ప్రతి శుక్రవారం అమ్మవారి పల్లకిసేవ కార్యక్రమాన్ని నిర్వహిస్తారు. అందులో భాగంగానే ఈ పవిత్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. అమ్మవారికి అభిషేక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారిని పల్లకిలో తీసుకొని దేవస్థానం చుట్టూ ప్రదిక్షణలు నిర్వహించారు. పురోహితుల వేధమంత్రాలు,భక్తులు హరినామశ్చరణల మధ్య ఈ సేవ ముందుకు కదిలింది. అనంతరం అమ్మవారి సన్నిధిలో అర్చకుడు హరిశంకరశర్మ అధ్వర్యంలో ప్రత్యేక అభిషేకాలు,అర్చనలు తదతర పూజలు నిర్వహించారు. వాసవిమాత అమ్మవారు అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. గోవిందు,గీతారాణి మరియు విశ్వనాథం అధ్వర్యంలో భక్తులకు అల్పాహారం ఏర్పాటు చేశారు.
**ఘనంగా కుంకుమార్చన..** దేవస్థానంలో శ్రీ చక్రాలతో అమ్మవారికి కుంకుమార్చన పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. అలితా సహస్రనామపారాయణం కార్యక్రమాన్ని కూడ నిర్వహించారు. పంచామతాలతో అమ్మవారికి ప్రత్యేక అభిషేక పూజ నిర్వహించారు. మహామంగళహారతి,ప్రసాదవితరణ తదితర కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం కమిటీ అధ్యక్షుడు కల్వకన్నయ్యశెట్టి,మహిళాసంఘం అధ్యక్షురాలు గుద్దేటి మంజులరాణీలతో పాటు స్థానిక ఆర్యవైశ్యులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

# ఉమ్మడి జిల్లా షూటింగ్ బాల్ పోటీలు విజయవంతం చేయండి..



మాట్లాడుతున్న రాష్ట్ర షూటింగ్ బాల్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు

**మక్తల్,ఆగస్టు04 ప్రభాతవార్త:** రాష్ట్ర షూటింగ్ బాల్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు ఎం. శ్రీనివాసులు, సిహెచ్, ఐలయ్య ఆదేశాల మేరకు నారాయణపేట జిల్లా షూటింగ్ బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈనెల6న ఆదివారం ఉదయం 10గం.లకు మక్తల్ మిని స్టేడియంలో 19 సంవత్సరాలలోపు బాల బాలికలకు, జూనియర్స్ షూటింగ్ బాల్ ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాస్థాయి ఎంపికలను నిర్వహిస్తున్నట్లు జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు తాన్‌సింగ్, విశ్రాంత పీఈటీ గోపాలం శుక్రవారం విలేఖరుల సమావేశంలో తెలిపారు. ఉమ్మడి మహబూబ్‌నగర్, నారాయణపేట, వనపర్తి, నాగర్‌కర్నూల్ జిల్లాల్లోని 9,10వ తరగతి, ఇంటర్ చదువుతున్న 19 సంవత్సరాల లోపు క్రీడలలో ఆసక్తి గల బాల బాలికలు అర్హులని, ఆధార్‌కార్డు, బోనఫైడ్‌తో హాజరు కావాలని బి. గోపాలం తెలిపారు. ఎంపికైన వారు ఈనెల 20న జనగామ జిల్లాలో జరిగే రాష్ట్రస్థాయి క్రీడలకు పంపుతామని ప్రధాన కార్యదర్శి బి.గోపాలం తెలిపారు. షూటింగ్ బాల్ క్రీడ ఎంపికలో వాలీబాల్ క్రీడలో ప్రావీణ్యం గల క్రీడాకారులు షూటింగ్ బాల్ క్రీడలను ఆడాలని అన్నారు. సమావేశంలో పీఈటీలు అమ్రేష్, రమేష్ పాల్గొన్నారు.

# పేద ప్రజల కొరకే బికెఆర్ ఫౌండేషన్

**విద్యార్థులను సన్మానించిన బికెఆర్ ఫౌండేషన్ అధినేత..**



విద్యార్థులను సన్మానించిన బికెఆర్ ఫౌండేషన్ అధినేత

**నారాయణపేట ప్రతినిధి,ఆగస్టు 04 ప్రభాతవార్త :** అథ్లెటిక్ సెంటర్ వారి ఆధ్వర్యంలో కోచింగ్ తీసుకుని నారాయణపేట జిల్లాలో జరిగిన పోటీలో మక్తల్ పట్టణానికి చెందిన పదిమంది విద్యార్థులు రాష్ట్రస్థాయికి ఎన్నిక కాబడిన విద్యార్థులను బికెఆర్ ఫౌండేషన్ అధినేత బాలకృష్ణారెడ్డి వారి తండ్రి రిటైర్డ్ ఉపాధ్యాయులు శ్రీసాయిరెడ్డి ఘనంగా సన్మానించి ఆశీర్వదించారు. ఈ సందర్భంగా వారి తండ్రి మాట్లాడుతూ తాను ఉపాధ్యాయ కుటుంబం నుంచి వచ్చిన వాడిని కాబట్టి విద్యార్థుల సమస్యలు తనకు తెలుసని ఇక ముందు విద్యార్థులకు విద్యాపరంగా తమ ఫౌండేషన్ ద్వారా సహాయ సహకారాలు అందిస్తామని అన్నారు. బాలకృష్ణరెడ్డి మాట్లాడుతూ వరంగల్ జిల్లాలో జరిగిన తెలంగాణ రాష్ట్ర రెండవ నేషనల్ అట్లాంటిక్ పోటీలలో మక్తల్‌కు చెందిన బసంత్ శ్రీకాంత్ ఐశ్వర్య రాజేశ్వరి అదే విధంగా అండర్ 16 విభాగంలో రాఘవేంద్ర ఆదికేశరెడ్డి అనత తదితరులు పతకాలు సాధించిన వీరందరిని మనస్పూర్తిగా బికెఆర్ ఫౌండేషన్ తరపున అభినందిస్తున్నానని అన్నారు. కోచ్ జగదీష్ పిఈటి ఈ సందర్భంగా బాలకృష్ణరెడ్డి, వారి తండ్రి శ్రీసాయిరెడ్డిలకు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు బి. భాస్కర్, అక్షర పాఠశాల డైరెక్టర్ శ్రీరాఘవేందర్‌రెడ్డి, అక్షర పాఠశాల ప్రిన్సిపల్ రమేష్, అన్ని పాఠశాలల నుంచి విచ్చేసిన వ్యాయామ ఉపాధ్యాయులు, మాగనూరు మండల వైస్ ఎంపిపి దూల తిప్పయ్య ఉన్నారు.

# దేవరకద్రలో బీఆర్ఎస్ సంబరాలు..

**- పార్టీ నేతల చిత్రపటానికి క్షీరాభిషేకం -నాయకులు భారీ బైక్‌ర్యాలి**



దేవరకద్రలో నేతల చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న నాయకులు,కార్యకర్తలు

**దేవరకద్ర,ఆగస్టు 04 ప్రభాతవార్త:** దేవరకద్రలో శుక్రవారం బీఆర్ఎస్ సంబరాలను ఘనంగా నిర్వహించింది. దేవరకద్ర నియోజకవర్గ కేంద్రానికి శుక్రవారం ప్రభుత్వం 100 పడకల ఆసుపత్రిని మంజూరు చేయడంతో పార్టీ నాయకులు,కార్యకర్తలు ఈ సంబరాలను ఆనందోత్సాహాల మధ్య నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన పార్టీ నాయకులు,కార్యకర్తలు దేవరకద్రలో పెద్ద ఎత్తున బైక్ ర్యాలి నిర్వహించారు. పట్టణ పురవీధుల గూండా పెద్ద ఎత్తున నినాదాలిస్తూ ఈ ర్యాలి నిర్వహించారు. అనంతరం ముఖ్యమంత్రి,మంత్రి హరీష్‌రావు,మంత్రి కేటీఆర్,ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డిలతో కూడిన చిత్రపటానికి బీఆర్ఎస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో బీఆ ర్ఎస్ మండల అధ్యక్షుడు జెట్టి నరసింహ్మారెడ్డి,మాజీ అధ్యక్షుడు కుర్వ శ్రీకాంత్ యాదవ్,పట్టణ అధ్యక్షుడు మున్నూరు బాల్‌రాజ్,దేవరకద్ర పిఏసిఎస్ చైర్మెన్ డోకూర్ నరేందర్‌రెడ్డి,వీరప్పయ్య దేవస్థానం చైర్మెన్ శివానంద్,నాయకులు కొండ భాస్కర్‌రెడ్డి,కొండ శ్రీనివాస్‌రెడ్డి,దొబ్బలి అంజనేయులు,ఉప్పరి సత్యం,సయ్యద్‌గౌస్, యూత్‌నాయకులు యుగేందర్‌రెడ్డి,చల్మారెడ్డి,సయ్యద్ జకీ,కుర్వ రాధాకృష్ణ,శ్యాంసుందర్, రెడ్డి సేవాసమితి దేవరకద్ర టౌన్ అధ్యక్షుడు బండ హన్మిరెడ్డి,సోషల్‌మీడియా కన్వీనర్ భార్గవాచారి,మధు,బీసు శ్రీనివాస్‌రెడ్డి,యంపీటీసీ తిరుపతయ్య,సర్పంచ్ సక్కరి అంజనేయులుతో పాటు మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన యంపీటీసీలు,సర్పంచులు,పార్టీ నాయకులు,కార్యకర్తలు,యూత్‌నాయకులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమం త్రి కేసీఆర్,వైద్యఆరోగ్యశాఖ మంత్రి హరీష్‌రావుల,ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డిలకు వారు కృతజ్ఞతలు తెలిపారు. ఈ విషయంలో వారి చూసిన కృషి అభినందనీయమన్నారు.

# ఓపెన్ స్కూల్ ప్రవేశాలకు ఆగస్టు 10 చివరి తేదీ:డీఈఓ



**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, ఆగస్టు 04 ప్రభాతవార్త:** చదువు మధ్యలో ఆపేసిన వారు ఓపెన్ స్కూల్‌ను సద్వినియోగం చేసుకునేలా ప్రవేశాలను పెంచాలని డీఈఓ గోవిందరాజులు ఓపెన్ స్కూల్ కోఆర్డినేటర్లను ఆదేశించారు. శుక్రవారం సాయంత్రం నాగర్‌కర్నూల్ డీఈఓ కార్యాలయ సమావేశ మందిరంలో రాష్ట్ర ఓపెన్ స్కూల్ కోఆర్డినేటర్ కుమార్‌తో కలసి జిల్లాలోని కోఆర్డినేటర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డీఈఓ మాట్లాడుతూ ఇప్పటి వరకు ఓపెన్ స్కూల్, ఇంటర్మీడియట్‌లో 95 ప్రవేశాలు, 10వ తరగతిలో 53 ప్రవేశాలు మాత్రమే జరిగాయని, ఇంటర్మీడియట్‌లో 1000, 10వ తరగతిలో 800 మంది విద్యార్థులు ప్రవేశం పొందేలా చూడాలన్నారు. చదువుకు దూరమైన విద్యార్థులను గుర్తించి ఓపెన్ స్కూల్‌లో ప్రవేశాలను పొందేలా ప్రొత్సహించాలన్నారు. ఓపెన్ స్కూల్ ద్వారా జిల్లాలో చాలా మంది ఉద్యోగస్తులు తమ ఉద్యోగులను పదోన్నతులు పొందారన్నారు. ఈ అవకాశాన్ని చదువుకు దూరమైన ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం ఓపెన్ స్కూల్ ప్రవేశాల అవగాహన గోడ పత్రికను ఆవిష్కరించారు. సమావేశంలో జిల్లా ఓపెన్ స్కూల్ కోఆర్డినేటర్ నాగరాజు, ప్రభుత్వ పరీక్షల నిర్వహణాధికారి రాజశేఖర్‌రావు, ప్రభుత్వ బాలుర కళాశాల ఉపన్యాసకులు నరసింహులు, ఓపెన్ స్కూల్ కోఆర్డినేటర్లు తదితరులు ఉన్నారు.

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సాయం..



**నవాబ్‌పేట,ఆగస్టు 04 ప్రభాతవార్త :** నవాబ్‌పేట మండలం యన్మన్‌గండ్ల గ్రామంలో బైండ్ల రాములమ్మ అనారోగ్యం కారణంగా మృతి చెందారు. మరణవార్త తెలుసుకున్న జనుంపల్లి బ్రదర్స్ తమవంతు సహాయంగా రూ.5వేల ఆర్థిక సహాయం అందజేశారు. యన్మన్‌గండ్ల గ్రామ కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు కోస్గిరాజు,మండల కాంగ్రెస్‌పార్టీ ఉపాధ్యక్షులు హమీద్ మహేక్, గ్రామ ఉపాధ్యక్షులు బ్యాగరి రాజు, తమ్మలి సురేష్, యన్మన్‌గండ్ల గ్రామ కాంగ్రెస్ పార్టీ యూత్ లీడర్లు కోస్గి రాఘవేందర్, బ్యాగరి అశోక్, గణేష్ తదితర గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకుల చేతుల మీదుగా మృతిరాలి కుమారుడు బైండ్ల రమేష్‌కు ఇవ్వడం జరిగింది.

## తిమ్మినోనిపల్లికి బీటీ రోడ్డు మంజూరు చేయాలని ఎమ్మెల్యేకు వినతి...

**వెల్దండ, ఆగస్టు 04 ప్రభాతవార్త:** మండలంలోని తిమ్మినోనిపల్లి గ్రామానికి బీటీ రోడ్డు మంజూరు చేయాలని ఎంపీటీసీ వెంకటయ్య ఆధ్వర్యంలో ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్‌ను శుక్రవారం ఆయన నివాసంలో కలిసి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా ఎంపీటీసీ వెంకటయ్య మాట్లాడుతూ దొంగ రోడ్డు నుంచి రూ.1.40 కోట్లతో బీటీ రోడ్డును మంజూరు చేస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో పలువురు నాయకులు తదితరులు ఉన్నారు.

## ఏకలవ్య పాఠశాలలో అగ్నిమాపక శాఖ ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన



**వెల్దండ, ఆగస్టు 04 ప్రభాతవార్త:** వెల్దండ మండల పరిధిలోని గుండాల సమీపంలోని ఏకలవ్య మోడల్ పాఠశాలలో అగ్నిమాపక శాఖ అధికారి పి.దేవేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో అగ్నిమాపక ప్రమాదంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా అగ్ని ప్రమాదాలు ఏర్పడినప్పుడు ఎలాంటి జాగ్రత్తలు, మెళుకవలపై, ఇంటిలోని వంట గ్యాస్, చెరువులలో పడపోయినప్పుడు ఎలా రక్షించాలనే అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సరస్వతి, అగ్నిమాపక సిబ్బంది చంద్రశేఖర్, సాయిబాబా, శ్రీనివాస్, రామన్‌గౌడ్‌తో పాటు ఉన్నారు.

## సర్వ శిక్షా అభియాన్ మండల కమిటీ ఎన్నిక

**వంగూరు, ఆగస్టు 04 ప్రభాతవార్త:** వంగూరు మండల కేంద్రంలోని కేజీబీవీ పాఠశాలలో ఎస్ఎస్ఎ మండల జేఏసీ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ ఎన్నికలకు ముఖ్య అతిథిగా టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర కమిటీ సభ్యులు చిన్నయ్య, ఎన్నికల పరిశీలకులుగా టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర సాంస్కృతిక సబ్ కమిటీ సభ్యులు లింగమయ్యలు ముఖ్య అతిథులుగా హజరయ్యారు. అధ్యక్షులుగా కృష్ణవేణి, ప్రధాన కార్యదర్శి లక్ష్మణ్‌గౌడ్, కోశాధికారి వేదమూర్తి, కార్యదర్శులు ఆంజనేయులు, నారాయణమ్మ, నర్మద, సరిత, శ్రీను, ఇందిర, నిర్మల, కార్యవర్గ సభ్యులు జానకి, ప్రవర్తి, రాజేశ్వరి, సభ్యులు భీంపాషా, బికిని, కవితలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

## కాంట్రాక్ట్ ఉద్యోగులను క్రమబద్ధీకరణ చేయాలని వినతి



**వంగూరు, ఆగస్టు 04 ప్రభాతవార్త:** సమగ్ర శిక్ష కేజీబీవీ యూఆ ర్ఎన్‌లను విద్యాశాఖలో విలీనం చేసి కాంట్రాక్ట్ ఉద్యోగులను క్రమబద్ధీకరించాలని సర్వశిక్ష అభియాన్ మండల కమిటీ డిమాండ్ చేశారు. శుక్రవారం వివిధ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని నయాబ్ తహసీల్దార్ వెంకటరమణకు అందించారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం కాంట్రాక్టు ఉద్యోగులకు మినిమం టైం స్కేల్‌ను అమలు చేయాలని, సమగ్ర శిక్షలో పనిచేస్తున్న మహిళా కాంట్రాక్ట్ ఉద్యోగులకు వేతనంతో కూడిన 180 ప్రసూతి సెలవులు ప్రకటించాలని డిమాండ్ చేశారు. గ్రూప్ ఇన్సూరెన్స్ సౌకర్యం, నగదు రహీత వైద్య సదుపాయం, విద్యాశాఖలో చేపట్టే ప్రభుత్వ ఉద్యోగ నియామకాల్లో వైదేష్, మృతి చెందిన, గాయపడిన కాంట్రాక్ట్ ఉద్యోగులకు ఎక్స్‌గ్రేషియా చెల్లించాలన్నారు. ప్రభుత్వం కాంట్రాక్ట్ ఉద్యోగుల సేవలను గుర్తించి ప్రభుత్వ ఉద్యోగులుగా మార్చి వారికి తోడ్పాటునందించాలన్నారు.

వినతి పత్రం అందించిన వారిలో అధ్యక్షులు కృష్ణవేణి, కార్యదర్శి లక్ష్మణ్‌గౌడ్, ఉపాధ్యక్షులు స్వాతి, కోశాధికారి వేదమూర్తి, సభ్యులు నర్మద, సరిత, శ్రీను తదితరులు ఉన్నారు.

## సీఎం కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం



**ఖిల్లాఘణపురం, ఆగస్టు4, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు రుణమాఫీ ప్రకటించిన సందర్భంగా శుక్రవారం బస్టాండ్ ఆవరణంలోని తెలంగాణ తల్లి విగ్రహం వద్ద సీఎం కేసీఆర్ , మంత్రి నిరంజన్‌రెడ్డి చిత్రపటాలకు బీఆర్ఎస్ మండల నాయకుల ఆధ్వర్యంలో క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ మండల నాయకులు ఆంజనేయులు గౌడ్ మాట్లాడుతూ... దేశంలో ఎక్కడాలేని అభివృద్ధి పనులు మన రాష్ట్రంలో జరుగుతున్నాయని, బీఆర్ఎస్ ప్రభుత్వం రైతుల ప్రభుత్వం అని, రైతులకు అండగా కేసీఆర్ ముందుంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సమన్వయ సమితి అధ్యక్షులు వెంకట్రావు, మండల జడ్పీటీసీ సామ్య నాయక్, పీఏసీఎస్ చైర్మన్ మురళీధర్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాలీశ్వర్ రెడ్డి, బీఆర్ఎస్ కార్మిక విభాగం అధ్యక్షులు విక్రమ్, ఘణపురం గ్రామ కమిటీ అధ్యక్షులుబాల్‌రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు గొడుగు సత్యం, వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ క్యామ వెంకటేష్, ఆంజనేయులు గౌడ్, మాజీ ఎంపీటీసీ గోపాల్, దోరటి మల్లేష్, సాయిలు, రాము, మల్లారెడ్డి, రామన్ గౌడ్, గోనెల రామచందర్ తదితరులు పాల్గొన్నారు.



**వీపనగండ్ల, ఆగస్టు4, ప్రభాతవార్త:** వీపనగండ్ల మండల కేంద్రంలోని కల్వరాల గ్రామంలో సీఎం కేసీఆర్, ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డిల చిత్రపటానికి బీఆర్ఎస్ నాయకులు రైతులు క్షీరాభిషేకం చేశారు. తెలంగాణ ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన మాట ప్రకారం రైతులకు లక్ష రూపాయల రుణమాఫీ చేయడం జరిగిందని కల్వరాల సర్పంచ్‌రఘునాథ్‌రెడ్డి అన్నారు. రైతు బంధు సమితి సమన్వయఅధ్యక్షుడు ముంద మల్లయ్య యాదవ్ మాట్లాడుతూ... కేసీఆర్ రైతుల పక్షపాతి అని, రైతులకు ఎన్నో సంక్షేమ పథకాలు చేపట్టారని రైతులకు రుణమాఫీ చేసినందుకు ముఖ్యమంత్రికి ధన్యవాదాలు తెలిపారు. నూతనంగా ఎన్నికైన రైతుబంధు సమితి సమన్వయ అధ్యక్షుడు ముంతమల్ల యాదవ్‌ను రైతు వేదిక దగ్గర సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కమలేశ్వర్‌రావు, మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు సత్యనారాయణగౌడ్, సింగిల విండో చైర్మన్, బీఆర్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

**కల్వరాల, తూముకుంటలో:** వీపనగండ్ల మండల కేంద్రంలోని కల్వరాల , తూముకుంట, వీపనగండ్ల గ్రామాలలో రైతన్నలు సంబరాలు చేసుకున్నారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో ముఖ్యమంత్రి కేసీఆర్ రైతు రుణాలను మాఫీ చేస్తానని ఎన్నికల్లో హామీ ఇచ్చారు. రాష్ట్రంలో ఏర్పడిన విపత్కర పరిస్థి తులలో రూ.75వేల లోపు రుణాలను గతంలోనే మాఫీ చేశారు. లక్ష రూపా యల లోపు రుణాలను మాఫీ చేస్తున్నట్లు కేసీఆర్ ప్రకటన చేశారు. ముఖ్యమంత్రి రైతులకు ఇచ్చిన హామీని నెరవేర్చడంలో కొంత ఆలస్యం కావడంతో కొంత మంది రైతులు అనుమానాలను వ్యక్తం చేశారు. ఎట్టకేలకు రుణమాఫీ ప్రక్రియ ప్రభుత్వం కార్యరూపం దాల్చడంతో రైతన్నలు తమ సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు. 2018 ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ఇదివరకు చేసిన రుణమాఫీ పోను మిగిలిన రైతులకు ఒక లక్ష రూపాయల వరకు ఉన్న రుణ మాఫీని పూర్తి చేయనున్నట్లుప్రకటన చేయడంతోపాటు అందుకు రూ.19వేల కోట్లు నిధులను మంజూరు చేసినందుకు మండల పరిధిలోని గ్రామాలలో సీఎం కేసీఆర్, ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కమలేశ్వర్ రావు, పీఏసీఎస్ చైర్మన్ రామన్ గౌడ్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సత్యనారాయణ గౌడ్, మండల రైతుబంధు సమన్వయ సమితి అధ్యక్షులు ముంత మల్లయ్య , సహకార కో ఆప్షన్ సభ్యురాలు మౌలానా బి, కొల్లాపూర్ మార్కెట్ డైరెక్టర్ చాపల సాయిబాబు, వీపనగండ్ల ఎంపీటీసీ భాస్కర్ రెడ్డి, కల్వరాల సర్పంచ్ రఘునాథ్ రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ కల్వరాల గ్రామ అధ్యక్షుడు సర్దార్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు కర్ణాకర్ రెడ్డి, కుర్మయ్య, రవీందర్ రెడ్డి, మంద నరసింహా, శేఖర్, కోటేశ్వర్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.



**ఉప్పునుంతల, ఆగస్టు04 ప్రభాతవార్త:** లక్షలోపు రైతు రుణమాఫీ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు ప్రకటించడంతో రైతు సంబరాల్లో భాగంగా రెండో రోజైన శుక్రవారం మండలంలోని వెల్టూరు గ్రామంలో బిఆర్ఎస్ శ్రేణులు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. రైతుబంధుతో అండ, రైతు భీమాతో భరోసా అనే నినాదాలు చేస్తూ క్షీరాభిషేకం చేశారు. అదేవిధంగా ఇచ్చిన మాట తప్పకుండా రైతుల రుణమాఫీ చేసి, రైతుల పక్షపాతిగా పేరు సంపాదించుకున్న మహారాజు కెసిఆర్ అని పలువురు పేర్కొన్నారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పద్మనాభరెడ్డి, మాజీ సర్పంచ్ గున్న మోని లింగమయ్యయాదవ్, జంగయ్య, పార్టీ కార్యకర్తలు చింతోజు వెంకటేష్, జంగయ్య, సమ్మయ్య పాల్గొన్నారు.

## ఆర్థిక సాయం అందజేసిన జడ్పీటీసీ



**అడ్డాకుల, ఆగస్టు4, ప్రభాతవార్త:** మండల పరిధిలోని కందూరు గ్రామానికి చెందిన పెద్ద బొక్కలయ్య యాదవ్ అనారోగ్యంతో బాధపడుతు మృతి చెందాడు. మండల బీఆర్ఎస్ పార్టీ నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న జడ్పీటీసీ రాజశేఖర్ రెడ్డి విచారం వ్యక్తం చేసి, మృతుని కుటుం సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. బాధిత కుటుంబానికి రూ.10వేలు ఆర్థిక సాయం అందించారు. మండల నాయకులు సర్పంచ్ మృతుని నివాసానికి వెళ్లి నివాళులర్పించి బాధిత కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు. గ్రామ సర్పంచ్ శ్రీకాంత్, మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు శ్రీనివాస్‌రెడ్డి, రామలింగేశ్వర స్వామి దేవస్థానం కమిటీ చైర్మన్ రమేష్ గౌడ్, గ్రామ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు శ్రీనివాస్‌యాదవ్, తిరుపతి యాదవ్, నాగన్న యాదవ్, బి.రాజు, రాములు యాదవ్, శేఖరయ్య, బుచ్చన్న, చెన్నయ్య, గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

## వీపనగండ్ల మండల నూతన తహసీల్దార్‌గా వరలక్ష్మి

**వీపనగండ్ల, ఆగస్టు4, ప్రభాతవార్త:** మండల కేంద్రానికి నూతన తహసీల్దార్‌గా వరలక్ష్మి బాధ్యతలు స్వీకరించారు. ఇంతకుముందు జోగులాంబ గద్వాల జిల్లా కలెక్టరేట్‌లో పని చేశారు. ప్రభుత్వం బదిలీలో భాగంగా మండల కేంద్రానికి నూతన తహసీల్దార్‌గా బదిలీ చేశారు. ఇంతకుముందు పని చేసిన తహసీల్దార్ పాండు నాయక్ నాగర్‌కర్నూల్ జిల్లాకు బదిలీ అయ్యారు.



# వడ్డీతో సహ రుణమాఫీ చేయాలి

### - సీపీఎం జిల్లా కార్యదర్శి ఎండి జబ్బార్

**వనపర్తి టౌన్, ఆగస్టు4, ప్రభాతవార్త:** రాష్ట్ర రైతాంగానికి సీఎం కేసీఆర్ ప్రభుత్వం ఇచ్చిన వాగ్దానం మేరకు రైతులందరికీ వడ్డీతో సహా లక్ష రూపాయలు రుణమాఫీ ఒకేసారి చేయాలని సీపీఎం వనపర్తి జిల్లా కార్యదర్శి ఎండి జబ్బార్ శుక్రవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. సీఎం కేసీఆర్ ఇచ్చిన హామీ మేరకు గతంలో 25వేలు ఒకసారి, రూ.50వేల వరకు ఒకసారి రుణమాఫీ చేయడం ద్వారా రైతులకు నష్టం కలిగిందన్నారు. మిగిలిన 50వేల రూపాయలకు సంవత్సరాల తరబడి బ్యాంకుల్లో అప్పును చూపడం ద్వారా వడ్డీ పెరిగిన మళ్లీ లక్ష రూపాయలకు చేరిందని, ఇప్పటికైనా వడ్డీతో సహా లక్ష రూపాయలు ఒకేసారి చెల్లించాలని ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు. ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలో ఐదు లక్షలకు పైగా రైతులు వ్యవసాయాన్ని నమ్ముకుని పని చేస్తున్నారని అన్నారు. రైతులందరికీ వడ్డీతో సహ రుణమాఫీ చేయడంతో రైతులకు బ్యాంకుల ద్వారాకొత్త రుణాలు ఇప్పించాలని కోరారు. స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ ప్రకారం రుణాలను మంజూరు చేయా లని కోరారు. ధరణి పోర్టల్ ద్వారా చాలామంది రైతులకు నూతన పాసు పుస్తకాలు రావడం లేదని తెలిపారు. ఫలితంగా బ్యాంకుల ద్వారా అప్పులు దొరకక రైతులు ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. ధరణి పోర్టల్‌లో లోపాలను సరి చేసేందుకు జిల్లా కలెక్టర్లతో పాటు ఆర్డీవోలు, తహసీల్దార్లకు సరిదిద్దే హక్కులు కల్పించాలని సీపీఎం డిమాండ్ చేస్తుందన్నారు. రాష్ట్ర రైతాంగానికి ప్రభుత్వం మేలు చేయాలంటే ఒకేసారి వడ్డీతో సహా రుణాలు మాఫీ చేసి, పెట్టుబడి కోసం కొత్త రుణాలు ఇవ్వాలని కోరారు.



మాట్లాడుతున్న సీపీఎం జిల్లా కార్యదర్శి ఎండి జబ్బార్

## డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను పరిశీలించిన బీజేపీ నాయకులు



డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లను పరిశీలిస్తున్న బీజేపీ నాయకులు

**వనపర్తి టౌన్, ఆగస్టు4, ప్రభాతవార్త:** బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు , కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి పిలుపు మేరకు వనపర్తి మండలం అప్పాయిపల్లి శివారులో నిర్మించిన డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల పరిశీలనకు వెళ్లి అక్కడి వాస్తవ పరిస్థితులను బీజేపీ రాష్ట్ర నాయకులు బి.కృష్ణ, సబిరెడ్డి వెంకటరెడ్డి లు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... అప్పాయిపల్లి శివారులో ప్రభుత్వం 160 డబుల్ బెడ్‌రూమ్ నిర్మించి లబ్ధిదారులకు అందజేస్తే అందులో కేవలం 30 కుటుంబాలు మాత్రమే నివాసం ఉంటున్నారని డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల నిర్మాణం వాగుకు ఆనుకుని చేయడం వల్ల వర్షాలకు మొదటి ఫ్లోర్‌లోకి పూర్తిగా నీరు వచ్చి తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని, డబుల్ బెడ్ రూమ్ ఇళ్లకు ప్రహరీ సౌకర్యం లేనందున అడవిలోని పాములు తరచు ఇళ్లల్లోకి వస్తున్నాయని, మంచినీటి లైన్లు , డ్రైనేజీ లైన్లు ఒకే వరుసలో తీసి తాగే మంచి నీరును కలుషితం చేసి అక్కడ నివాసం ఉండే ప్రజలను తీవ్ర అనారోగ్యం పాలయ్యే విధంగా ప్రభుత్వం తీరు ఉందని వారు తీవ్రంగా దుయ్యబట్టారు. వనపర్తి పట్టణంలో రోడ్ల విస్తరణలో ఇల్లు కోల్పోయిన వారికి అప్పాయిపల్లి శివారులో డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కేటాయించడం జరిగిందని, రోడ్ల విస్తరణలో తమ విలువైన కోట్ల రూపాయల ఆస్తి పోగొట్టుకుని డబుల్ బెడ్‌రూమ్ పేరుతో అడవిలో వచ్చి తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని, రహదారుల విస్తరణ కోసం ప్రభుత్వ నిధులు మంజూరు చేసుకుని నష్టపరిహారం చెల్లించాల్సిన మంత్రి రహదారి బాధితులను అడవిలో కట్టిన ఇండ్లకు పట్టాలు అందించి వారిని తీవ్ర మనోవేదనకు గురి చేస్తున్నాడని వెంటనే మంత్రి, జిల్లా కలెక్టర్ అప్పాయిపల్లి శివారులోని డబుల్ బెడ్‌రూమ్ ఇండ్ల వాస్తవ పరిస్థితులను ప్రభుత్వపరంగా పరిశీలించి అక్కడ వసతులు మెరుగుపరచాలని, లేనిపక్షంలో బీజేపీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమం నిర్వహిస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి బి.శ్రీశైలం, జిల్లా ప్రధాన కార్యదర్శి నారాయణ, జిల్లా ఉపాధ్యక్షులు సీతారాములు, జిల్లా అధికార ప్రతినిధి బచ్చు రాము, జిల్లా కార్యదర్శి పరుశురాం, పట్టణ ప్రధాన కార్యదర్శి సూగూరు రాములు, మండల అధ్యక్షులు దేవేందర్, నాయకులు బలెమోని రాములు గాంధీ తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వంలో ఆర్టీసీ విలీనం కార్మికుల పోరాట ఫలితమే

### - ఎమ్మార్పీఎస్ జిల్లా కన్వీనర్ రాజనగరం రాజేష్ మాదిగ



ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయడంతో స్వీట్లు పంచి సంబరాలు చేసుకుంటున్న ఆర్టీసీ కార్మికులు

**వనపర్తి టౌన్, ఆగస్టు4, ప్రభాతవార్త:** తెలంగాణ ఉద్యమ పోరాట సమయంలో తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు ఆర్టీసీ కార్మికుల సమ్మె అత్యంత కీలకంగా మారిందని, ఉద్యమ సమయంలో కాంట్రాక్టు ఉద్యోగులకు వివిధ ప్రభుత్వ రంగ సంస్థల్లో పని చేస్తున్న కార్మికులకు ఇచ్చి హామీలు నెరవేర్చకుండా సాధించుకున్న రాష్ట్రంలో లక్ష్యాలకు విరుద్ధంగా హామీలు నెరవేర్చకుండా దొరగారు ఒంటెద్దు పోకడతో కార్మికులను లెక్క చేయకుండా వ్యవహరిస్తున్నారని ఎమ్మార్పీఎస్ జిల్లా కన్వీనర్ రాజనగరం రాజేష్ మాదిగ ఘాటుగా విమర్శించారు. సమ్మె చేస్తున్న సందర్భంలో ప్రభుత్వం కఠిన నిర్ణయాల వల్ల కొందరు కార్మికులు తీవ్రమైన మానసిక ఒత్తిడికి గురై ఆత్మహత్య యత్నాలకు కూడా ప్రయత్నాలు చేశారని ఆయన పేర్కొన్నారు. మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి అధినేత , కార్యకర్తలు ,కార్మికుల న్యాయమైన డిమాండ్ల సాధన దిశగా వాళ్ల సమ్మె నోటీసులు ఇచ్చే యూనియన్‌లను రద్దు చేసి కార్మికుల గొంతు నొక్కారని, ప్రస్తుతం ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో కేసీఆర్ ప్రభుత్వం గ్రాఫ్ అమాంతం తగ్గడంతో 43వేల పైచిలుకు ఉన్న ఆర్టీసీ కార్మికుల వారి కుటుంబాల ఓట్లు చాలా కీలకం కానుందని, అందుకు కార్మికుల విషయంలో ఆర్టీసీ ప్రైవేటీకరణ విషయంలో యూటర్న్ తీసుకుని ప్రభుత్వం విలీనం చేసేందుకు నిర్ణయం తీసుకున్నారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా కన్వీనర్ కొమ్ము చెన్నకేశవులు, ఆర్టీసీ కార్మికులు రమేష్, అయూబ్, కర్ణాకర్, బీఎస్ నారాయణ, వెంకటేష్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## తల్లి పాలతోనే ఆరోగ్య సమాజం



తల్లులకు అవగాహన కల్పిస్తున్న ఐసిడిఎస్ సూపర్‌వైజర్ అమృత

**ఉప్పునుంతల, ఆగస్టు 04 ప్రభాతవార్త:** పుట్టిన బిడ్డకు పట్టిన తల్లి పాలతోనే ఆరోగ్యవంతమైన సమాజం నిర్మించబడుతుందని పిరట్వాన్‌పల్లి సెక్టార్ సూపర్‌వైజర్ మిరియాల అమృత కర్ణయ్య అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బిడ్డ, తల్లుల జీవితాలతో తల్లి పాల ప్రాముఖ్యత, దాని ఆవశ్యకతపై అవగాహన కల్పించడం, ఈ వారోత్సవాల ముఖ్య లక్ష్యమన్నారు. తల్లిపాలు బిడ్డకు అమృతంతో సమానమని, బిడ్డ శారీరక, మానసిక ఎదుగుదలకు అవసరమైన కొవ్వులు, పిండి పదార్థాలు, ప్రోటీన్ల వంటి పోషకాలన్ని తల్లిపాలల్లో సమతూకంలో ఉంటాయన్నారు. కాన్పు అయిన తర్వాత అరగంట నుంచి వచ్చే ముర్రుపాల ప్రాముఖ్యత ముఖ్యమైందని, భావి ఆరోగ్యానికి బీజంవేసేది ముర్రుపాలేనన్నారు. ఈపాలల్లో ఉండే ఇమ్యుగ్లో బులిన్లు, బిడ్డ రోగ నిరోధకశక్తి రూపొందించడానికి తోడ్పడుతాయని అన్నారు. కార్యక్రమంలో గ్రామసర్పంచ్ తాడూరు శివుడు, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ మిరియాల అమృత, పాఠశాల ఉపాధ్యాయురాలుకట్టనర్మద, అంగన్‌వాడి కార్యకర్త పద్మ, గర్భిణీలు, బాలింతలు, తల్లులు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఈరట్వాన్‌పల్లిలో ఎంపిడిఓ పర్యటన

**ఉప్పునుంతల, ఆగస్టు 04 ప్రభాతవార్త:** మండలంలోని ఈరట్వాన్‌పల్లి గ్రామ పంచాయతీ కార్యాలయాన్ని ఎంపిడిఓ లక్ష్మణ్‌రావు సందర్శించారు. గ్రామ పంచాయతీ కార్యాలయాన్ని ఎంపిడిఓ లక్ష్మణ్‌రావు సందర్శించారు. గ్రామ పంచాయతీలో 7 రకాల రికార్డులను పరిశీలించారు. తెలంగాణ క్రీడా మైదాన ప్రాంగణం సందర్శించారు. ఎంపిడిఓ లక్ష్మణ్‌రావుతో పాటు ఇజిఎస్ ఎపిఓ సుదర్శన్‌గౌడ్, టెక్నికల్ అసిస్టెంట్ సింగోటం, ఇసి, పంచాయతీ కార్యదర్శుల ఉమాశంకర్, కళావతి, ఫీల్డ్ అసిస్టెంట్లుదేవేందర్, రాము పాల్గొన్నారు.

## మత్స్యకారుల భవనానికి స్థలం కేటాయించండి

**వీపనగండ్ల, ఆగస్టు4, ప్రభాతవార్త:** వీపనగండ్ల మండల కేంద్రంలో మత్స్యకారుల భవనం కోసం ఖాళీ స్థలం కేటాయించాలని శుక్రవారం సర్పంచ్ వంగూరు నరసింహారెడ్డి, గ్రామ కార్యదర్శి నరేష్ గౌడ్‌ను మత్స్యకారుల సంఘం సభ్యులు కలిశారు. మత్స్యకారుల సంఘం అధ్యక్షుడు చాపల వెంకటయ్య మాట్లాడుతూ.. మండల కేంద్రానికి ఇప్పటి వరకు మత్స్యకారులకు భవనం లేదని ఎన్నోసార్లు మేము ప్రభుత్వానికి విన్నవించుకున్నామని ఈసారైనా మాకు ఖాళీ స్థలం కేటాయించి భవన నిర్మాణానికి నిధులు ఇవ్వాలని వారు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మత్స్యకారుల సంఘం కార్యదర్శి నక్క నరసింహ, విద్య వెంకటయ్య, పెబ్బేటి బాలయ్య, మౌలాలి, నక్క రాములు, సంగమోని వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.



## రాహుల్ గాంధీకి సుప్రీంకోర్టులో ఊరట

### - బాణసంచా కాల్చి సంబరాలు జరుపుకున్న కాంగ్రెస్ నాయకులు



మాట్లాడుతున్న మాజీ మంత్రి చిన్నారెడ్డి

**వనపర్తి టౌన్, ఆగస్టు4, ప్రభాతవార్త:** రాహుల్ గాంధీకి సుప్రీం కోర్టులో ఊరట లభించిన సందర్భంగా వనపర్తి జిల్లా కేంద్రంలోని రాజీవ్‌గాంధీ చౌరస్తాలో మాజీ మంత్రి డాక్టర్ జి.చిన్నారెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అందరూ కలిసి బాణాలు కాల్చి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి చిన్నారెడ్డి సుప్రీంకోర్టు తీర్పుకు ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి మాట్లాడుతూ...మోడీ ఇంటి పేరు వ్యాఖ్యల నేపథ్యంలో సూరత్ కోర్టు విధించిన రెండేళ్ల జైలు శిక్షపై కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీకి కోర్టు తీర్పుపై స్టే విధిస్తు సుప్రీం కోర్టులోమధ్యంతర ఉత్తర్వులు జారీ చేసిందని, గరిష్ట శిక్ష విధింపులో ట్రయల్ కోర్టుసరైన కారణం చూపించలేదని సుప్రీంకోర్టు అభిప్రాయపడిందని, దీంతో రాహుల్ గాంధీకి ఎంపీ సభ్యత్వం పునరుద్ధరణకు లైన్ క్లియర్‌అయిందని, సుప్రీంకోర్టు గొప్ప తీర్పు చారిత్రాత్మక తీర్పు సూరత్ కోర్టులోఅహ్మదాబాద్ హై కోర్టు తీర్పు ఇచ్చినటువంటి తీర్పును కొట్టివేస్తు దానిపై స్టే విధించడం జరిగిందని, కాంగ్రెస్ పార్టీవాదులకు ఒక గొప్ప శుభవార్త దేశంలో సుప్రీంకోర్టు కన్నా పెద్ద కోర్టు లేదు అని, మోడీ అప్పీల్ చేసుకోవడానికి అవకాశం లేదని అన్నారు. స్టే రావడం గొప్ప విషయమని , దేశవ్యాప్తంగా ఉన్న ప్రతి కాంగ్రెస్ వాది ఈ తీర్పు గొప్ప శుభవార్త అని కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేశారు.

## మాజీ మంత్రి చిన్నారెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరికలు



మాజీ మంత్రి చిన్నారెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరుతున్న నాయకులు

**వనపర్తి టౌన్, ఆగస్టు4, ప్రభాతవార్త:** వనపర్తి జిల్లా కేంద్రంలో కాంగ్రెస్ పార్టీలో మాజీ మంత్రి చిన్నారెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు బాలరాజు నాయుడు గాంధీ ఆధ్వర్యంలో శుక్రవారం 20 మంది కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన కార్యకర్తలకు కాంగ్రెస్ కండువా కప్పి మాజీ మంత్రి పార్టీలోకి ఆహ్వానించారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిలో బాలరాజు నాయుడు, గాంధీ కృష్ణ ముదిరాజ్, వెంకటేష్ నాయుడు, మహేష్ ముదిరాజ్, వాజిద్ అలీఖాన్, సమీ, ముజాత్, బాసిత్, బాలపీర్, వడ్డె బాలపీర్, వడ్డె మన్యం, వడ్డె నరసింహ, కొల్లాపూర్ కృష్ణ, యూనిస్, అలివేలమ్మ, వడ్డె చిన్నమ్మ, కాంతమ్మ, వెంకటమ్మ, దశరథం పాల్గొన్నారు.

## ముస్లిం మైనార్టీ సంఘం అధ్యక్షులుగా ఎండీ.రషీద్



నూతన కమిటీని సన్మానిస్తున్న దృశ్యం

**వెల్దండ, ఆగస్టు04 ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని మస్జీద్‌లో ముస్లిం సోదరులు సమావేశమై కులస్తుల సమక్షంలో మండల కేంద్రానికి చెందిన ఎండీ.రషీద్‌ను మైనార్టీ సంఘం మండల అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులుగా నిజామొద్దిన్, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా తాజుద్దిన్, ప్రధాన కార్యదర్శిఅల్లాజీ, కార్యదర్శులుఅలీలుద్దిన్, సలహాదారులుగా సాధిక్, అలీ, కార్యవర్గ సభ్యులు సద్దాం, గఫూర్, సర్తార్, వాజీద్, జిలాని, యూసుఫ్, అజ్జులతో పాటు యువజన కమిటీ అధ్యక్షులుగా లింగారెడ్డిపల్లి గ్రామానికి చెందిన జహంగీర్‌తో పాటు సభ్యులుగా మన్సూర్, అస్లాం, షకీల్, అఫ్రోజ్, దస్తగిరి, ఇమ్రాన్, అశ్వాక్, ఉమర్, రషీద్, సద్దాంలను ఎన్నుకున్నారు. అనంతరం ఎన్నికైన నూతన కమిటీని పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు.

## ప్రజా అవసరాలను గుర్తించి సౌకర్యాలను కల్పించాలి



ఫంక్షన్‌హాల్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి

**వెల్దండ, ఆగస్టు 04 ప్రభాతవార్త:** వెల్దండ మండలం కొట్ర గేటు వద్ద కొట్ర టూ జేపీనగర్ రహదారిపై నూతనంగా ఏర్పాటు చేసిన బీజీఆర్ ఫంక్షన్‌హాల్‌ను ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ కాటేపల్లి జనార్ధన్‌లు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ ఆధునిక యుగంలో ఎప్పటికప్పుడు ప్రజా అవసరాలను గుర్తించి వారి అవసరాల మేరకు నూతన పద్ధతుల ద్వారా 10 మందికి ఉపాధితో పాటు నిర్వాహకులు ఆర్థికంగా బలోపేతం కావాలని, తెలంగాణ రాష్ట్రంలో సీఎం కేసీఆర్ అన్ని రంగాలకు ప్రాధాన్యతనిస్తున్నారన్నారు. కార్యక్రమంలో నిర్వాహకులు బి.గాల్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం, సింగిల్‌విండో వైస్‌చైర్మన్ సంజీవ్‌కుమార్‌యాదవ్, సర్పంచులు వెంకటేశ్వర్‌రావు, రామచంద్రారెడ్డి, ఎంపీటీసీ రాములు, గోళి సుదర్శన్‌రెడ్డి, నాయకులు రాజశేఖర్ తదితరులు ఉన్నారు.

## పంచాయతీ కార్మికుల సమస్యలను ఎమ్మెల్సీ ద్వారా సీఎం దృష్టికి తీసుకెళ్తాం..



సమావేశంలో మాట్లాడుతున్న సింగిల్‌విండో వైస్ చైర్మన్ సంజీవ్‌కుమార్‌యాదవ్

**వెల్దండ, ఆగస్టు 04 ప్రభాతవార్త:** గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించే దిశగా ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి సీఎం కేసీఆర్ దృష్టికి తీసుకెళ్లి అన్ని విధాల న్యాయం చేసేందుకు కృషి చేస్తానని సింగిల్‌విండో వైస్ చైర్మన్ సంజీవ్‌కుమార్‌యాదవ్ అన్నారు. ఈ సందర్భంగా సంజీవ్‌కుమార్‌యాదవ్ మాట్లాడుతూ శాసనమండలి సమావేశంలో ఎమ్మెల్సీ మాట్లాడి నేరుగా సీఎం కేసీఆర్‌ను కలిసి కార్మికుల సమస్యలను వివరించి వినతి పత్రం అందిస్తారన్నారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు రామచంద్రారెడ్డి, రామకృష్ణ, నాయకులు రాజశేఖర్, తిర్మల్ రావు, శేఖర్, నిజామొద్దిన్ తదితరులు ఉన్నారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం



మృతుడి కుటుంబానికి ఆర్థికసాయం అందజేస్తున్న టీఎంఆర్ యువసేన సభ్యులు

**వనపర్తి టౌన్ , ఆగస్టు4, ప్రభాతవార్త:** వనపర్తి మండలం చిమనగుంటపల్లి పడమటి తండాలో నేనావత్ బాల్య నాయక్ అనారోగ్యంతో శుక్రవారం మృతి చెందాడు. విషయం తెలుసుకున్న ఎంపీపీ తూడి మేఘారెడ్డి వెంటనే స్పందించి దహన సంస్కారాల నిమిత్తం రూ.5వేలు టీఎంఆర్ యువ సేన సభ్యుల ద్వారా పంపించడంతో వారు శుక్రవారం మృతుడి భార్యలక్ష్మికి అందజేశారు. ఆర్థిక సాయం అందించిన వారిలో టీఎంఆర్ యువసేన నాయకులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు భద్రునాయక్, సోమ్లా నాయక్, దాసునాయక్, శివ నాయక్ తదితరులు ఉన్నారు.


## బుడ్డ బిచ్చన్న భౌతికదేహానికి నివాళులర్పించిన సర్పంచ్, కాంగ్రెస్ నాయకులు



**వీపనగండ్ల, ఆగస్టు4, ప్రభాతవార్త:** వీపనగండ్ల మండల కేంద్రానికి చెందిన బుడ్డ బిచ్చయ్య గురువారం రాత్రి ఆకస్మికంగా మృతి చెందాడు. బిచ్చయ్య భౌతికదేహానికి సర్పంచ్ వంగూరు నరసింహారెడ్డి , కాంగ్రెస్ నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అదే విధంగా వారి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గంగిరెడ్డి, బీరయ్య యాదవ్, మాజీ మండల రైతుబంధు సమితి సమన్వయ అధ్యక్షుడు ఎత్తం కృష్ణయ్య, కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ అధ్యక్షుడు వెంకటరెడ్డి, నక్క విష్ణు, మండల యూత్ అధ్యక్షులు రాజశేఖర్ , పోతుల వెంకటరెడ్డి, బసవరాజు గౌడ్, గోపి, కావలి మహేష్, సర్వారెడ్డి, జేసీబీ కృష్ణ, పరిటాల రవి, వెంకటేష్, ఆంజనేయులు , మీసాల పెద్ద రాముడు, శ్రీను, వంశీ, తదితర కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## జిల్లా క్యాటరింగ్ యూనియన్ అసోసియేషన్ సంఘం అధ్యక్షుడిగా ఉందేకోటి అంజి

**వనపర్తి టౌన్, ఆగస్టు4, ప్రభాతవార్త:** జిల్లా క్యాటరింగ్ యూనియన్ అసోసియేషన్ సంఘం అధ్యక్షుడిగా ఎన్నికైన ఉందేకోటి అంజి ని బీఆర్ఎస్ సమన్వయకర్త వంగూరు ప్రమోద్ రెడ్డి శుక్రవారం అభినందించారు. యువతకు ఏమైనా సమస్యలు వస్తే తన దృష్టికి తీసుకురావాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు ఉందేకోటి అంజి, ప్రధాన కార్యదర్శి నరసింహ, కాగితాల సంతోష్, రమేష్ నాయక్, రాజేష్, భరత్, సాయికుమార్‌రెడ్డి, బాలు నాయక్, నరసింహ, హేమంత్, విష్ణు, మనోజ్, వరుణ్, రాజ్‌కుమార్, విజయ్, వంశీకుమార్, సందీప్ తదితరులు ఉన్నారు.



# సుప్రీంకోర్టు తీర్పును స్వాగతించాలి

● బాణాసంచా కాల్చి సంబరాలు చేసుకున్న కాంగ్రెస్ కార్యకర్తలు

**మక్తల్,ఆగస్టు 04 ప్రభాతవార్త:** పరువు నష్టం దావా కేసులో మార్చి 23న గుజరాత్ రాష్ట్రంలోని సూరత్ జిల్లా కోర్టు రాహుల్‌గాంధికి (2) రెండు సంవత్సరాల జైలుశిక్ష విధించిన సూరత్ కోర్టు, మార్చి 24న రాహుల్‌గాంధి లోక్‌సభ సభ్యత్వంపై అనర్హత వేటు వేసిన లోక్‌సభ సెక్రెటరీ, అప్పటినుండి సెషన్ అండ్ హైకోర్టులో న్యాయం పోరాటం చేసిన రాహుల్‌గాంధికి ఊరట లభించలేదు. సూరత్ హైకోర్టు తీరుపై సుప్రీంకోర్టుకు రాహుల్‌గాంధి వెళ్లడం జరిగింది. నేడు సుప్రీంకోర్టులో రాహుల్‌గాంధికి భారీ ఊరట లభించింది. పరువు నష్టం కేసులో శిక్షపై స్టే మధనయంతర ఉత్తర్వులు జారీ చేసినసుప్రీంకోర్టు, విద్వేషంపై ప్రేమ సాధించిన విజయమని నారాయణపేట జిల్లా అధ్యక్షులు వాకిటి శ్రీహరి, సుప్రీంకోర్టు తీర్పును గౌరవిస్తూ వెంటనే లోక్‌సభ సెక్రెటరీ రాహుల్‌గాంధి ఎంపి సభ్యత్వాన్ని వెంటనే పునరుద్ధరించాలని, పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లో పాల్గొనేటట్లు చర్యలు చేపట్టాలని లోక్‌సభ సెక్రెటరీకి విజ్ఞప్తి చేశారు. సుప్రీంకోర్టు తీర్పును స్వాగతిస్తూ మక్తల్



సంబరాలు చేసుకుంటున్న కాంగ్రెస్ నాయకులు

కాంగ్రెస్ పార్టీ శ్రేణులు స్వీట్లు పంచుకుంటూ బాణాసంచా కాలుస్తూ అంబేద్కర్ చౌరస్తాలో సంబరాలు నిర్వహించడం జరిగింది. నఫ్రత్ చోడో భారత్ జోడో నినాదంతో కన్యాకుమారి నుండి కాశ్మీర్ వరకు పాదయాత్ర చేపట్టిన రాహుల్‌గాంధి దేశం ఐక్యత కొరకు, సమగ్రతకు పాటుపడాలని భారత్ జోడో యాత్రను స్ఫూర్తితో కాంగ్రెస్‌పార్టీ శ్రేణులు కేంద్రం,రాష్ట్రంలో పార్టీ అధికారంలోకి రావడం కొరకు కార్యకర్తలు సమిష్టిగా కృషి చేయాలని కార్యక్రమాన్ని ఉద్దేశిస్తూ ప్రసంగించారు. కార్యక్రమంలో నాయకులు బి.నర్సింలు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బి.గణేష్‌కుమార్,మండలఅధ్యక్షుడు గొల్లపల్లి నారాయణ,ఎస్సీ సెల్ జిల్లా నాయకుడు ఎ. రవికుమార్, పట్టణ అధ్యక్షుడు పెద్దింటి మల్లేష్, ఎస్సీ సెల్ నియోజకవర్గ నాయకుడు మహ్మద్ ఫయాజ్, మైనార్టీ మండల అధ్యక్షుడు మహ్మద్‌అసముద్దిన్,మైనార్టీ పట్టణ అధ్యక్షుడు అంజప్ప, కట్ట వెంకటేష్, బిసి సెల్ మండల అధ్యక్షుడు శీను, సాయి ఫైనాన్స్ సీనియర్ నాయకుడు మందుల నరెందర్, సీనియర్ నాయకుడు బోయ వెంకటేష్,సీనియర్ నాయకుడు గుంతలిరవికుమార్, నియోజకవర్గం యూత్ ఉపాధ్యక్షుడు, కల్లూరిగోవర్ధన్,యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గొల్లపల్లి సూర్యకుమార్, గుర్లపల్లి సురెందర్‌రెడ్డి, మొహ్మద్ అఫ్రోజ్, ఎన్ఎస్‌యుఐ నాయకుడు ఓబులేష్, నరసింహులు, కతలప్ప పాల్గొన్నారు.

# విద్యవల్ల విజ్ఞానతో పాటు సమాజ పురోగతిపై అవగాహన కలుగుతుంది

**అయిజ,ఆగస్టు 04 ప్రభాతవార్త:** ఆర్థిక అసమానతలు తొలగి సమాజంలో అన్ని వర్గాల సమాన అభివృద్ధిని కోరే వ్యక్తులు గొప్ప కీర్తిని పొందుతారని, అందులో కామ్రేడ్ పోతుల సుదర్శన్‌రెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ పటేల్ విష్ణువర్ధన్‌రెడ్డి అన్నారు. శుక్రవారం పట్టణంలోని జిల్లా పరిషత్ (బాలుర) ఉన్నత పాఠశాలలో పోతుల సుదర్శన్‌రెడ్డి స్మారక వేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన జ్ఞాపకార్థం మండలంలోని జిల్లా పరిషత్ ప్రభుత్వ ఉన్నత/కెజిబివి పాఠశాలల్లో అత్యధిక గ్రేడులు పొందిన 25 మంది విద్యార్థులను మెమెంటో,శాలువా, నగదు పురస్కారంతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా పేదలు చదువుకునే ప్రభుత్వ పాఠశాలలో అత్యధిక మార్కులు పొందిన విద్యార్థులకు ప్రోత్సాహం అందించే బృహత్తర కార్యక్రమాన్ని మండల మాజీ ఎంఈఓ ఎన్ఐ మేరమ్మ చేయటం ఆదర్శణీయమన్నారు. అనంతరం సింగిల్‌విండో అధ్యక్షుడు పోతుల మధుసూదన్‌రెడ్డి మాట్లాడుతూ 50 సంవత్సరాల క్రితం విద్యుత్ సౌకర్యం లేని నాటికాలంలో దళిత వాడల్లోని పేదలకు లాంతరు వెలుగులో చదువు నేర్పించిన గొప్ప దార్శనికుడు సుదర్శన్‌రెడ్డి అన్నారు. అలాగే మాజీ ఎంఈఓ ఎన్ఐ మేరమ్మ మాట్లాడుతూ నేడు గొప్ప స్థానాల్లో ఉన్న ఎంతో మంది గతంలో ప్రభుత్వ పాఠశాలలో విద్యనభ్యసించిన వారేనని ప్రస్తుతం విద్యావ్యవస్థలో వచ్చిన పోటీవల్ల ప్రైవేట్ స్కూల్లో డబ్బున్నవారే అటువైపు వెళ్తుండగా ఎలాంటి ఆర్థిక స్థోమత లేని నిరుపేదలే ప్రభుత్వ పాఠశాలలో చదువుకుంటున్నారని, అటువంటి వారిని ప్రోత్సహిస్తే భవిష్యత్తులో వారు ఉన్నత చదువుల్లో రాణించి, తమ కుటుంబానికి, వ్యవస్థకు మంచిపేరు తెచ్చే అవకాశం ఉంటుందన్నారు. కార్యక్రమంలో జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు రాజేశ్వర్‌రెడ్డి,పిఆర్‌టియు జిల్లా అధ్యక్షుడు తిమ్మారెడ్డి, మోటివేషనల్ స్పీకర్ రవింద్రధీర, జిల్లా వక్ఫ్‌బోర్డు సభ్యుడు జమాలుద్దిన్, ప్రధానోపాధ్యాయులు శివశంకర్‌రెడ్డి, చిన్న తిమ్మప్ప, బసవరాజు, సత్యనారాయణ, అవార్డు పొందిన విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ పటేల్ విష్ణువర్ధన్‌రెడ్డి

# టమాట తగ్గేదేలే



- ఘాటెక్కుతున్న మిర్చి
- పెరుగుతున్న కూరగాయల ధరలు
- టమాట కిలో రూ.180... మిర్చి రూ.160 పై మాటే
- ఇతర కూరగాయలు సైతం పైపైకి
- రోజు రోజుకు పెరుగుతున్న కూరగాయల ధరలు

**వనపర్తి టౌన్ ,ఆగస్టు4,ప్రభాతవార్త:** మనం నిత్యం వండుకునే ఏ కూరలో అయినా తప్పనిసరిగా టమాటతో పాటు పచ్చిమిర్చి ఉండాల్సిందే. అది నాన్ వెజ్ అయినా ... వెజ్ అయినా అన్నింటిలో రెండింటిని కలపాల్సిందే లేకుంటే కూర అనుకున్నంత మేర రుచి రాదు. ఆ రెండింటిని దండిగా వేసేవాళ్లు. నేడు ధరలు మండిపోతుండడంతో టమాట ఒక్కటంటే ఒక్కటే కూరలో వేయాల్సిన పరిస్థితులు. పచ్చిమిర్చి కూడా ఇంట్లో ఉన్న దానికంటే రెండు మూడు వాడుతున్నారు.కూరగాయల ధరలు ఒక్కసారిగా పెరిగిపోవడంతో వెనకా ముందు చూసివాడుకోవాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి. డిమాండ్‌కు తగ్గట్లుగా మార్కెట్‌లో కూరగాయలు అందుబాటులో లేకపోవడం.ఒక్కసారిగా ధరలు పెరిగిపోతున్నాయి. ఇప్పటికే నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశాన్నంటుతున్నాయి.వాటికి తోడు కూరగాయల ధరలు పెరిగిపోవడంతో జేబులో కాసులను బట్టి కూరగాయలు కొనుగోలు చేయాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి.మార్కెట్‌లో ఏకూరగాయ కొనుగోలు చేసినా రూ.50 పైమాటే. టమాట,పచ్చిమిర్చి ధరలు మాత్రం అమ్మో అనే పరిస్థితులు నెలకొన్నాయి. టమాట కిలో రూ.180 పలుకుతుండగా పచ్చిమిర్చి ధర రూ.100 పైమాటే. వారం పది రోజులుగా కూరగాయల ధరలు దిగిరానంటున్నాయి. టమాటను సామాన్యుని నుండి మొదలుకుని సంపన్నుల వరకు వెనకా ముందు చూసి వాడుకోవాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి. దాచి దాచి వాడుకుంటున్నారు. డిమాండ్‌కు తగ్గసరఫరా లేకపోవడంతో వినియోగదారులకు టమాట చుక్కలు చూపిస్తోంది. టమాట, పచ్చిమిర్చితో పాటు అన్ని కూరగాయల ధరలు మార్కెట్లలో మళ్లీ ఆకాశాన్నంటాయి. నెల రోజుల క్రితం వరకు కిలో రూ.40 ఉన్న టమాట నేడు రూ.180 చేరుకుంది. పచ్చిమిర్చి రూ.160 పైమాటే. కాకర,చిక్కుడు, బీర,దొండ తదితర అన్ని కూరగాయల ధరలు అమాంతం పెరిగాయి. ఏ కూరగాయలైనా కనీస ధర కిలోకు రూ.60 నుండి రూ.100 పలుకుతున్నాయి. డిమాండ్‌కు సరిపడ కూరగాయల రవాణా లేకపోవడంతో ధరలు పెరుగుతున్నట్లు వ్యాపారులు చెబుతున్నారు. కొత్త పంట వచ్చే వరకు మరో నెల రోజుల పాటు టమాట ధరలు తగ్గుముఖం పట్టే అవకాశం లేదని వారంటున్నారు. గత మూడు వారాలుగా టమాట ధర తగ్గడం లేదు.

**సామాన్యుడి జేబుకు చిల్లులే:** రూ.500 తీసుకువెళ్లి సంచినిండా కూర గాయలు కొనుగోలు చేసే పరిస్థితులు పోయాయి. రూ.500 లకు సంచిలో కొన్ని కూరగాయలు మాత్రమే వచ్చే పరిస్థితులు నెలకొన్నాయి. చాలా మంది కూరగాయల ధరలు చూసి నాన్‌వెజ్ ఎక్కువగా తినేందుకు ఆసక్తి చూపిస్తున్నారు. కూరగాయల ధరలు వారం రోజుల్లో అందుబాటులోకి వస్తాయని ప్రచారం జరు గుతున్నా.ప్రస్తుతం అలాంటి పరిస్థితులు ఏమీ కనిపించడం లేదు. రూ.500 పెట్టి కూరగాయలు కొనుగోలు చేస్తే వారం మొత్తం వచ్చే రోజులు పోయాయి. రూ.500తో కొనుగోలు చేసే కూరగాయలు రెండు, మూడు రోజులు కూడా సరిపోని పరిస్థితులు నెలకొన్నాయి. కూరగాయల ధరలు పెరిగిపోవడంతో సామాన్య మధ్య తరగతి వర్గాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

**కొనాలంటే భయపడాల్సిందే : శ్రీవాణి, గృహిణి, వనపర్తి**



కూరగాయల ధరలు అమాంతం పెరగడంతో కొనాలంటే భయంగా ఉంది.రూ.500 పెట్టి కూరగాయలు కొనుగోలు చేసినా కనీసం వారానికి కూడా సరిపోవడం లేదు.ఈ స్థాయిలో ఇటీవల కాలంలో ధరలు చూడ లేదు.కాయకూరలకే సంపాదనంతా సరిపోయేలా ఉంది.

**ధరలు చూస్తేనే భయం : డి.అరుణ, గృహిణి, వనపర్తి**



కూరగాయల సంతకు వెళ్లి ధరలు అడిగితే భయం వేస్తోంది. ఏవైనా కిలో రూ.50 నుండి ఆపై ధర పలుకుతున్నాయి. దీంతో ఒక్కొక్క రకం పావు కేజీ ప్రకారం కొనుగోలు చేస్తున్నాం. రూ.500 నుండి రూ.600 వరకు ఖర్చు పెట్టినా కూరగాయల సంచి నిండదు. ప్రభుత్వమే సామాన్యులకు కూరగాయల ధరలు అందుబాటులో ఉండేలా చొరవ తీసుకోవాలి.

# ఆశ కార్యకర్తలకు పనిభారం తగ్గించాలి

- కనీస వేతనాలు అమలు చేయాలి : సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు దీప్లానాయక్

**మహబూబ్‌నగర్ బ్యూరో, ఆగస్టు 4, ప్రభాతవార్త:** ఆశ కార్యకర్తలకు పని భారం తగ్గించాలని, కనీస వేతనాలు అమలు చేయాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు దీప్లానాయక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని సీఐటీయూజిల్లా కార్యాలయంలో ఆశ వర్కర్స్ యూనియన్ జిల్ల విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా దీప్లానాయక్ మాట్లాడుతూ ఆశ వర్కర్లకు జిల్లాలోపై అధికారుల వేధింపులు, అధికంగాపనిభారం పెంచి కనీస వేతనాలు ఎక్కడా అమలు చేయడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. వెట్టి చాకిరి చేయించుకుంటున్నారని పేర్కొన్నారు. గత రెండు సంవత్సరాలుగా జిల్లాలో లెప్రసీ డబ్బులు ఇవ్వలేదని చెప్పారు. రాజాపూర్ పీహెచ్‌సీలో ఆశ కార్యకర్తల ఏఎన్ఎం వేధింపుల వల్ల ఆత్మహత్యాయత్నం చేసుకుందన్నారు.అయినా అధికారుల్లో స్పందన లేదని, పట్టించుకోలేదని ఆరోపించారు.పై అధికారులు వారి సొంత పనులను జిల్లా అధికారులతో చేయించుకుంటున్నారని, తమ మాటలు వినక పోతే ఉద్యోగాలు తీసేస్తామని బెదిరింపులకు పాల్పడుతున్నారని తెలిపారు.అలాంటి పనులకు వ్యతిరేఖంగా జిల్లాలో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని పైఅధికారులు తమ పద్ధతులు మార్చుకోవాలని హెచ్చరించారు. సీఐటీయూ సీనియర్ నాయకుడు కిల్లెగోపాల్ మాట్లాడుతూ ప్రభుత్వం ఆశలతో గ్రామాల్లో వెట్టి చాకిరి చేయిస్తుందన్నారు. ఫిక్స్‌డ్ వేతనం అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి భద్రత కల్పించాలన్నారు. కనీస వేతనజీవో ప్రకారం రూ.26వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీఐటీయూజిల్లా కార్యదర్శి నల్లవెల్లికురుమూర్తి, సీఐటీయూ టౌన్ నాయకుడు రాజకుమార్,ఆశవర్కర్లయూనియన్ జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు సాధన,రాష్ట్ర నాయకురాళ్లు సావిత్రిఅమృత,అలివేలు,పద్మ,నాగేశ్వరి,పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు దీప్లానాయక్

# వాసవీ క్లబ్, వాసవీ వనితా క్లబ్ ఆధ్వర్యంలో నోట్‌బుక్స్ పంపిణీ

**మహబూబ్‌నగర్ బ్యూరో, ఆగస్టు4, ప్రభాతవార్త:** జడ్చర్ల మండల కేంద్రంలోని జీఎల్ఎం ప్రభుత్వ బాలికల కళాశాలలో విద్యా సేవా, ప్రకృతి సేవలో భాగంగా జడ్చ ర్ల వాసవీ క్లబ్, వాసవీ వనితా క్లబ్ ఆధ్వ ర్యంలో కళాశాల విద్యార్థులకు 200 నోట్‌బుక్స్ ఉచితంగా పంపిణీ చేశారు. జి ప్రవీణ్, పోల వినోద్, చిరతవీరేశ్ సహకారంతో 5సిమెంట్ బెంచీలను వితరణ చేశారు.ఈ సందర్భంగా కళాశాల అధ్యాపకులు మాట్లాడుతూ విద్యార్థులకు సహకారం అందిస్తున్న వాసవీ, వనితా క్లబ్ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. పేద విద్యార్థులను ఆదుకునేందుకు మరింత మంది ముందుకు రావాలని కోరారు. అనంతరం సభ్యులు కళాశాలలో మొక్కనాటి నీళ్లపోశారు.కార్యక్రమంలో వాసవీ క్లబ్ అధ్యక్షుడు చిగుళ్లపల్లి లక్ష్మీనారాయణ, వాసవీవనితా క్లబ్ అధ్యక్షురాలు చిగుళ్లపల్లి పద్మలీల, సభ్యులురేఖ, గీత,రజిత, జ్యోతి, కౌన్సిలర్ చైతన్య,సంస్కార భారతి రాధా కృష్ణ,కళాశాల అధ్యాపక బృందం వసుంధర, కవిత, కోదండరామయ్య, విద్యాసాగర్, తిరుపతిరెడ్డి, పాపిరెడ్డి,గిరిజ, హేమలత, రజిత పాల్గొన్నారు.




## ట్రాఫిక్ ఇబ్బందులు కలిగిస్తే జరిమానాలు

● బాలానగర్ ఎస్సై శ్రీనివాసులు



ట్రాఫిక్‌పై అవగాహన కల్పిస్తున్న ఎస్సై

**బాలానగర్,ఆగస్టు 04 ప్రభాతవార్త:** బాలానగర్ మండల కేంద్రంలో రోజు రోజుకు ట్రాఫిక్ పెరుగుతున్న దృష్ట్యా ఫోర్ వీలర్, త్రీ వీలర్, ద్విచక్ర వాహనదారులు విధిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించి పోలీస్ శాఖకు సహకరించాల్సిన అవసరం ఉందని బాలానగర్ ఎస్సై శ్రీనివాసులు సూచించారు. శుక్రవారం ఈ మేరకు బాలానగర్ మండల కేంద్రంలో ట్రాఫిక్ నిబంధనలపై ప్రజలకు అవగాహన కల్పించినట్లు తెలిపారు. ముఖ్యంగా మండల కేంద్రంలోని షాపింగ్ కాంప్లెక్స్ ఎదుట ద్విచక్ర వాహనాలు ఎక్కడపడితే అక్కడ పార్కింగ్ చేయడానికి వీలు లేదని రహదారిపై ముగ్గుతో లైన్ వేయించి లైన్ లోపలే వాహనాలు పార్కింగ్ చేయాల్సి ఉంటుందని అన్నారు. ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిప్రజలను ఇబ్బందులకు గురి చేస్తే జరిమానాలు విధించాల్సి వస్తుందని హెచ్చరించారు. కార్యక్రమంలో ఏఎస్సైతో పాటు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## స్పెషల్ డిప్యూటీ కలెక్టర్‌కు సీపిఎస్ యూనియన్ సన్మానం



సుబ్రహ్మణ్యంను సన్మానిస్తున్న దృశ్యం

**గద్వాల ప్రతినిధి,ఆగస్టు 04 ప్రభాతవార్త:** తెలంగాణ స్టేట్ సీపీఎస్ ఎంప్లాయిస్ యూనియన్ జోగులాంబ గద్వాల శాఖ ఆధ్వర్యంలో సాయంత్రం 5.30 గం.లకు జిల్లా కలెక్టర్‌లో తహసిల్దార్ నుండి స్పెషల్ డిప్యూటీ కలెక్టర్‌గా ప్రమోషన్ పొందినందుకు డి.సుబ్రమణ్యంను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో రాష్ట్ర సహఅధ్యక్షులుగా విష్ణు,జిల్లా అధ్యక్షులు వడ్డె నాగరాజు,జిల్లా గౌరవాధ్యక్షుడు బుచ్చన్న,జిల్లా కోశాధికారివన్నవాడ రమేష్ కుమార్, జిల్లా క్రమశిక్షణ కమిటి చైర్మన్ నరసింహ, జిల్లా సహ అధ్యక్షులు కరణం నగేష్, జిల్లా ఉపాధ్యక్షులు పాల్వాయి లక్ష్మినారాయణ, ఎల్లస్వామి, సూర్యప్రకాష్‌రెడ్డి,మస్తాన్, వీరావతి, జిల్లా ఈసి మెంబర్ పృథ్వి, జయన్న, గద్వాలటౌన్ ఆర్గనైజింగ్‌సెక్రెటరీ మహిమూద్, మల్దకల్ మండల ఉపాధ్యక్షులు దస్తగిరి, సతీష్ పాల్గొన్నారు.


## ఇటిక్యాల నూతన తహసీల్దార్‌గా వెంకటేశ్వర్లు బాధ్యతలు



తహసీల్దార్‌గా బాధ్యతలు చేపట్టగా వారికి మొక్కను బహూకరించి స్వాగతం పలుకుతున్న రెవెన్యూ అధికారులు

**ఇటిక్యాల,ఆగస్టు 04 ప్రభాతవార్త:** తెలంగాణలో నాలుగు నెలల్లో సార్వత్రిక ఎన్నికలు జరుగుతుండగా ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు తహసిల్దార్‌లను ప్రభుత్వం బదిలీలకు ఆదేశించింది. అందులో భాగంగా గద్వాల తహసిల్దార్‌గా పని చేస్తున్న వెంకటేశ్వర్లును ఇటిక్యాల తహసిల్దార్‌గా జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి బదిలీ చేయగా శుక్రవారం ఇటిక్యాల నూతన తహ సిల్దార్ వెంకటేశ్వర్లు పదవి బాధ్యతలు తీసుకున్నారు.ఈ సందర్భంగా డిప్యూ టి తహసిల్దార్ నందిని,సీనియర్ అసిస్టెంట్ అజిత్, ఆర్ఐలు సుదర్శన్‌రెడ్డి, ప్రశాంత్‌గౌడ్, జూనియర్ అసిస్టెంట్ శోభారాణి, కంప్యూటర్ ఆపరేటర్ చారి తదితరులు వారికి మొక్కను బహూకరించి స్వాగతం పలికారు. అనంతరం కార్యాలయంలోని రికార్డు గది,పలు గదులను పరిశీలించి రెవెన్యూ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. అంతకు ముందు నూతన ఇటిక్యాల తహసిల్దార్ వెంకటేశ్వర్లు, బీచుపల్లి పుణ్యక్షేత్రంలోని ఆంజనేయస్వామి ఆలయాన్ని దర్శించుకుని పూజలు చేశారు. ఇదే సందర్భంగా నూతన తహసిల్దార్ వెంకటేశ్వర్లును పలు గ్రామాల నాయకులు సోమనాద్రి, ప్రభుదాసు, ప్రేమ్‌కుమార్, నర్సింలు,బీసన్న, ధర్మవరం కిష్టన్న తదితరులు వారిని శాలువా, పూలమాలలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

## పలువురిని ఆకట్టుకున్న అథ్లెటిక్స్ క్రీడాపోటీలు




క్రీడల్లో ఉత్సాహంతో ఆడుతున్న బాలికలు

**లింగాల,ఆగస్టు 04 ప్రభాతవార్త :** మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల బాలుర పాఠశాలలో శుక్రవారం ఆర్డీటి ఆధ్వర్యంలో నిర్వహించిన బాలికల అథ్లెటిక్స్ పోటీలు ఉత్సాహంగా కొనసాగాయి. పోటీల్లో లింగాల, బల్మూరు, పెద్దకొత్తపల్లి, కొల్లాపూర్ మండలాలకు చెందిన 114 మంది బాలికలు పోటీల్లో పాల్గొన్నట్లు ఏరియా టీం లీడర్ రాధ తెలిపారు. బాలికలను క్రీడల్లో ప్రోత్సహించుటకు పోటీలను ఏర్పాటు చేసినట్లు ఆమె తెలిపారు. పలు విభాగాల్లో ప్రథమంగా నిలిచిన బాలికలను ఈనెల 26నుంచి ఆంధ్రప్రదేశ్‌లోని అనంతపూర్ జిల్లాలో జరిగే జిల్లాస్థాయి పోటీలకు పంపడం జరుగుతుందని ఆమె తెలిపారు. కార్యక్రమంలో స్పోర్ట్స్ డైరెక్టర్ హరికృష్ణ, ప్రిన్సిపాల్ వినోద్‌ఖన్నా, సభ్యులు వంశీకృష్ణ, ఓబులేష్, పిడి వెంకటేశ్వర్లు, ఆయా పాఠశాలల పీఈటీలు పాల్గొన్నారు.

## కెటిదొడ్డి నూతన తహసీల్దార్‌గా సరితరాణి

**కెటిదొడ్డి,ఆగస్టు 04 ప్రభాతవార్త:** మండల కేంద్రానికి తహసిల్దార్‌గా సరితారాణి నియమితులయ్యారు. ఇక్కడ తహసిల్దార్‌గా విధులు నిర్వహించిన సుందర్‌రాజు మహబూబ్‌నగర్ జిల్లాకు బదిలీపై వెళ్లారు. ఆ స్థానంలో గద్వాల ఆర్డీఓ కార్యాలయంలో ఏఓగా ఉన్న సరితారాణి బదిలీపై కెటిదొడ్డి తహసిల్దార్‌గా శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. బాధ్యతలు స్వీకరించి ఆమెకు కార్యాలయ సిబ్బంది శుభాకాంలు తెలిపారు.కార్యక్రమంలో డిటి శివశంకర్, ధరణి ఆపరేటర్ తిరుపతి, కుమార్ యాదవ్, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.




## 42 బస్తాల రేషన్‌బియ్యం పట్టివేత

● బియ్యంతో సహ వాహనం సీజ్
● అక్రమ రవాణాదారుపై కేసు నమోదు



బొలెరో వాహనంతో సహ భూత్పూర్ పోలీసులు పట్టుకున్న రేషన్ బియ్యం

**భూత్పూర్,ఆగస్టు 04 ప్రభాతవార్త:** దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న నిరుపేదలకు చెందాల్సిన 42 బస్తాల రేషన్ బియ్యాన్ని అక్రమంగా బ్లాక్ మార్కెట్‌కు తరలిస్తున్న వ్యక్తిని భూత్పూర్ ఎస్సై శ్రీనివాస్ ఆధ్వర్యంలో సిఐ రామకృష్ణ పర్యవేక్షణలో భూత్పూర్ పోలీసులు శుక్రవారం తెల్లవారుజామున చాకచక్యంగా పట్టుకుని సీజ్ చేశారు. వివరాల్లోకి వెళితే జల్లాఘనపురం మండలానికి చెందిన కేతావత్ మహేష్ మహబూబ్‌నగర్ రూరల్ మండలం జమిస్తాపూర్‌కు చెందిన ఎరుకలి మల్లేష్ నుంచి రేషన్‌బియ్యం (పిడిఎఫ్) తక్కువ ధరకు కొనుగోలు చేసి బ్లాక్ మార్కెట్లో ఎక్కువ ధరకు అమ్ముతూ ఇటు ప్రభుత్వాన్ని మోసం చేస్తూ, అటు నిరుపేదల కడుపులు కొడుతూ కేతావత్ అక్రమ జీవనం సాగిస్తున్నాడని,శుక్రవారంతెల్లవారుజాము ఒకటిన్నర గంటల ప్రాంతంలో టిఎస్ 32టి 7871 నంబర్ గల బొలెరో వాహనంలో అక్రమంగా తరలిస్తుండగా భూత్పూర్ చౌరస్తా ప్లైఓవర్ బ్రిడ్జి కింద అనుమానంతో విచారించగాఅసలు విషయం బయట పడిందని పోలీస్ ఎస్సై శ్రీనివాస్ తెలిపారు.పిడిఎస్ రేషన్ బియ్యం కాబట్టి సంబంధిత పౌరసరఫరాలశాఖ అధికారులకు సమాచారం అందించగా ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు యూసుఫ్ అలీ, బజారు బాలప్రసాద్‌లు పిఎస్‌కు వచ్చి అక్రమ రవాణా దారులపై ఫిర్యాదు చేసి బియ్యాన్ని జడ్చర్ల స్టాక్ పాయింట్‌కు తరలించి వాహనాన్ని తమకు అప్పగించగా కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్సై శ్రీనివాస్ తెలిపారు. బియ్యాన్ని అమ్మిన జమిస్తాపూర్‌కు చెందిన వ్యక్తి ఎరుకలి మల్లేష్ కోసం గాలింపు చర్యలు చేపట్టినట్లు ఎస్సైతెలిపారు.

## పాత పెన్షన్ సాధనకై ఆగస్టు 12న ఛలో హైదరాబాద్



ఛలో హైదరబాద్ పోస్టర్ విడుదల చేస్తున్న దృశ్యం

**గద్వాల ప్రతినిధి,ఆగస్టు 04 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం ఎంప్లాయిస్ యూనియన్ జోగులాంబ గద్వాల జిల్లా శాఖ ఆధ్వర్యంలో స్థానిక కెఎల్ఐ క్యాంపులో సీపీఎస్ యూనియన్ కార్యాలయంలో ఆగస్టు 12న జరగబోయే సిపిఎస్ రద్దు పాత పెన్షన్ సాధనకై సన్నాహక సమావేశం నిర్వహించడం జరిగింది. అనంతరం ఆగస్టు 12న గోడపత్రిక ఆవిష్కరించారు. ఈసందర్భంగా ముఖ్యఅతిథి రాష్ట్ర సహ అధ్యక్షులు విష్ణు మాట్లాడుతూ అభి నహితో కబి నహి అనే నినాదంతో ఆగస్టు 12న రాష్ట్రంలోని సిపిఎస్, ఓపిఎస్ ఉద్యోగ ఉపాధ్యాయులకుటుంబాలతో దాదాపు3.30 లక్షల ఉద్యోగులతో ఛలో హైదరాబాద్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జిల్లా నాయకులు మాట్లాడుతూ జిల్లా నుండి అధిక సంఖ్యలో సీపిఎస్, ఓపిఎస్ అనే తేడా లేకుండాఅందరు ఉద్యోగఉపాధ్యయులు హైదరాబాద్ సభకు హాజరై మన ఆవేదనను ప్రభుత్వానికి తెలియజేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు వడ్డెనాగరాజు, జిల్లా గౌరవాధ్యక్షుడు బుచ్చన్న, జిల్లా కోశాధికారి వన్నవాడ రమేష్‌కుమార్, జిల్లా క్రమశిక్షణ చైర్మన్ నరసింహ, జిల్లా సహ అధ్యక్షులు కరణం నగేష్,సాతర్ల రఘు,జిల్లా ఉపాధ్యక్షులు పాల్వాయి లక్ష్మి నారాయణ, ఎల్లస్వామి,జిల్లా ఆర్గనైజింగ్‌సెక్రెటరీలు కొండాపురం ప్రతాప్, రాజేష్, జిల్లా ఈసి మెంబర్ పరుషరాముడు, గద్వాల మండల ఉపాధ్యక్షులు తిమ్మన్న,ధరూర్ మండలబాధ్యలు గజేంద్రనాథ్, పాల్గొన్నారు.

## ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వ్యక్తిని పరామర్శించిన ఎమ్మెల్యే ఆల

**మూసాపేట,ఆగస్టు 04 ప్రభాతవార్త:** ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వ్యక్తిని ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి పరామర్శించారు. మండల పరిధిలోని నిజాలాపూర్ గ్రామానికి చెందిన తిరుపతయ్య బ్రెయిన్ స్ట్రోక్‌తో హైదరాబాద్ పంజాగుట్టలోని జాబ్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా శుక్రవారం ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి పరామర్శించి మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్లకు సూచించారు.